# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ








తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక: 540 (కంప్లిమెంటరీ కాపీ) పేజీలు :శుక్రవారం 28 మార్చి 2025

DIGITAL EDITION




## ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణరాష్ట్రంలో ప్రతి రైతు పండించిన గింజను కొనుగోలు చేస్తామని, రైతులు ఎవరు అధైర్య పడవద్దని సన్న ధాన్యానికి మద్దతు ధరతోపాటు బోనస్ కూడా ఇస్తున్నామని మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.హుజూర్ నగర్ లో ఈ నెల 30న ఉగాది రోజున రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేసే కార్యక్రమం చేపట్టనున్నారు. అయితే ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి వస్తున్నందున బహిరంగ సభ ఏర్పాట్లను మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి పరిశీలించారు . అనంతరం కౌండిన్య ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన కోదాడ హుజూర్ నగర్ నియోజకవర్గాల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతనే రైతులందరికీ మేలు జరుగుతుందని అన్నారు.

## టమాటా రైతులకు కన్నీళ్ళు

ప్రజా గొంతుక డెస్క్ టమాటా పంట రైతులకు కన్నీళ్ళు పెట్టిస్తోంది. ప్రస్తుతం తెలంగాణలో టమాటా ధరలు భారీగా పడిపోవడంతో కనీస గిట్టుబాటు ధర కూడా రాకపోవడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.హెూల్ సేల్ గా కిలో రూ. 3 మాత్రమే పలుకుతుండటంతో చేసేదేమి లేక రోడ్ల పక్కన పారేసి వెళ్తున్నారు. రంగారెడ్డి జిల్లా కొందుర్తికి చెందిన ఓ రైతు ఒక్కోటి 30 కేజీల 56 టమాటా పెట్టెలను మహబూబ్ నగర్ రైతు బజార్ కు తీసుకు వెళ్ళగా.. దళారులు 39 పెట్టెలకు కేవలం రూ.3900 చెల్లించారు.మిగతావి కొనకపోవడంతో రోడ్డు పక్కన పారవేశాడు. కనీసం రవాణా ఛార్జీలు కూడా రాలేదని రైతు కన్నీళ్ళు పెట్టుకున్నాడు. మరోవైపు బహిరంగ మార్కెట్లో కేజీ టమాటా రూ.20 నుంచి 30 పలుకుతోంది. అయితే ఏపీ నుంచి అత్యధికంగా టమాటా దిగుమతి అవుతుండటంతో తెలంగాణలో టమాటా రేట్లు దారుణంగా పడిపోయి.. ఇక్కడి రైతుల వద్ద కొనేవారు కరువయ్యారు.



## ఎల్ పి జి ట్యాంకర్ల సమ్మె..

ప్రజా గొంతుక డెస్క్ ఎల్ పి జి ట్యాంకర్ల ఓనర్స్ అసోసియేషన్ సమ్మెకు దిగింది. చమురు కంపెనీలు తీసుకువచ్చిన కొత్త కాంట్రాక్ట్ నిబంధనలతో అసోసియేషన్ సభ్యులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నాయి.ముఖ్యంగా ట్యాంకర్లలో అదనపు డ్రైవర్ లేదా క్లీనర్ లేకపోయినా రూ.20,000 జరిమానా విధించే నిబంధనపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. దీంతో దక్షిణ భారతదేశంలోని ప్రధాన రాష్ట్రాల్లో 4,000 %ూ+% ట్యాంకర్లు ఈ సమ్మెలో పాల్గొంటున్నాయి.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సహా దక్షిణాది రాష్ట్రాల్లో ఈ సమ్మె తీవ్ర ప్రభావాన్ని చూపనుంది. ఇళ్లకు అవసరమైన గృహ వంట గ్యాస్ సరఫరా నిలిచిపోయే ప్రమాదం ఉంది. వాణిజ్య రంగంలో కూడా రెస్టారెంట్లు, హెూటళ్లకు అవసరమైన ఎల్పిజి అందుబాటులో లేకపోవడంతో వ్యాపారాలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉంది. ఎల్పిజిసరఫరాలో ఏ మాత్రం అంతరాయం కలిగినా, వినియోగదారులకు ఇబ్బందులు తప్పవు.




## ఎమ్మెల్యే స్థానాలు 153 కు పెంచాలి

ప్రజా గొంతుక డెస్క్ ఎమ్మెల్యే స్థానాలు 153 కు పెంచాలని డిమాండ్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం 119 అసెంబ్లీ నియోజకవర్గాలను 153కు పెంచాలన్నారు సీఎం రేవంత్ రెడ్డి.డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా తీర్మానం చేసింది తెలంగాణ అసెంబ్లీ. డీలిమిటేషన్‌కు వ్యతిరేకంగా అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 'పునర్విభజనకు జనాభా ఒక్కటే ప్రమాణికం కాదు. రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకుని నియోజకవర్గాల పునర్విభజన చేయాలన్నారు. జనాభా నియంత్రణ సమర్థవంతంగా నిర్వహించిన రాష్ట్రాలకు షాపంగా మారకూడదన్నారు. పార్లమెంట్ స్థానాలను యథాతథంగా కొనసాగించాలని%ౌ% రాష్ట్రాన్ని యూనిట్‌గా తీసుకోవాలని డిమాండ్ చేశారు సీఎం రేవంత్ రెడ్డి.పునర్విభజనతో మనకు నష్టమేనని.. డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం 24% నుంచి 19% కి పడిపోతుందన్నారు. డీలిమిటేషన్ ఈజ్ లిమిటేషన్ ఫర్ సౌత్ అన్నారు.



## 14 కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు

ప్రజా గొంతుక డెస్క్ తెలంగాణలో మద్యం, గంజాయి, మత్తు పదార్థాల నిర్మూలన కోసం ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల సంఖ్యను పెంచాలని ప్రభుత్వం భావిస్తోంది.క్రమంలో కొత్తగా 14 ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు లైన్ క్లియర్ అయ్యింది. ఇప్పటికే.. రాష్ట్రంలో 100 కొత్త పోలీస్ స్టేషన్లు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తుండగా.. ఇదే క్రమంలో కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ప్రతిపాదనకు మోక్షం లభించింది. హైదరాబాద్లో 13, వరంగల్ అర్బన్లో ఒకటి చొప్పున ఈ కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ వచ్చేసింది. 2020లోనే ప్రతిపాదించిన ఈ స్టేషన్ల ఏర్పాటుకు ఎట్టకేలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఈ మేరకు.. మంత్రి జూపల్లి కృష్ణారావు, ప్రిన్సిపల్ సెక్రటరీ రిజ్వీ, కమిషనర్ చెవ్వూరు హరి కిరణ్ ఈ ప్రతిపాదనకు ఆమోదం తెలిపారు. అయితే.. ఈ కొత్త ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ల ప్రారంభానికి ముహూర్తం కూడా ఫిక్స్ చేసింది ప్రభుత్వం. ఏప్రిల్ 1 నుంచే వీటిని ప్రారంభించాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో.. కొత్త స్టేషన్లు వెంటనే అందుబాటులోకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని ఎక్సైజ్ శాఖ అడిషనల్ కమిషనర్ అజయ్ రావు ఆదేశించారు.



# మండల ప్రజలకు ఆపద అని తెలిస్తే తప్పకుండా ఆదుకుంటా.

శివంపేట మండల మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా.
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 27:



మెదక్ జిల్లా. శివంపేట మండలం, దొంతి గ్రామానికి చెందిన చిన్నగారి పెంటయ్య భార్య మన్నెమ్మ అనారోగ్యంతో చికిత్స పొందుతూ చనిపోవడం జరిగింది. దొంతి గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా ద్వారా తెలుసుకున్న మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్తా నెలకు సరిపడా నిత్యవసరాలు సరుకులు, గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తల తో ఇప్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు చిగుళ్లపల్లి శ్రీనివాస్ గుప్తా, ఉపాధ్యక్షులు మహమ్మద్ లాయక్, గంగం నరేంద్ర, మాజీ ఉపసర్పంచ్ కోదాస్ సత్యనారాయణ, మాజీ ఎంపిటిసి కోదాస్ కుమార్, గ్రామ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు సోమగారి అనిత, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు దప్పు సుధాకర్, ఉప్పరి శీను, కోరివర్తి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ పండుగకు ముస్తాబైన దొంతి ఈద్గా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చి 27:



మెదక్ జిల్లా.శివంపేట మండలం, దొంతి గ్రామం లోని బండమీద ఉన్న ఈద్గా పండుగ ముస్తాబయింది రంగులు మరియు పరిశుభ్రత ఈద్గా కమిటీ ఆధ్వర్యంలో చేయడం జరిగింది కమిటీ చైర్మన్ ఎండి లాయక్. మాట్లాడుతూ ఇట్టి ఈద్గా కు దాదాపుగా వంద సంవత్సరాలు పైచిలుకు నుండి ఈద్గా వద్ద ప్రతి పండుగకు ఐదు గ్రామాల ప్రజలు ఈద్గా వద్దకు విచ్చేసి సాముహిక ప్రార్థనలు చేయడం ఆనవాయితీ ప్రార్థన అనంతరం వెళ్లేటప్పుడు కులమతాలకు అతీతంగా అందర్నీ అలయబలై చేసుకుంటూ వారి యొక్క యోగక్షేమలు ఒకరినొకరు తెలుసుకుంటూ గ్రామాలకు వెళ్లడం జరుగుతాది గ్రామాల యొక్క పేరు, శభాష్ పల్లి , పాముబండ , గుండ్లపల్లి, దొంతి,మాక్దుంపూర్ గ్రామాల ప్రజలు పాల్గొంటారు.ఈద్గా వద్ద కలరు పరిశుభ్రత టెన్ టూ షామియాలు నీళ్ల సౌకర్యము కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేయడం జరుగుతుంది అని ఈద్గా బాధ్యులు తెలిపారు.

# ఆభోతుపల్లి పొండేటి యాదగిరి కుటుంబానికి ఆర్థిక సహాయం.

50 కేజీల బియ్యం అందజేసిన మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్
శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 27:



మెదక్ జిల్లా.తూప్రాన్ మున్సిపల్ పరిధిలోనీ రెండవ వార్డు అబోతుపల్లి కి చెందిన పొండేటి యాదగిరి అప్పులబాధతో, ఆర్థిక సమస్యలతో మరణించిన విషయం తెలుసుకొని వారి కుటుంబాన్ని పరామర్శించారు. మృతుని భార్య మహేశ్వరికి తోచిన సహాయంగా దశదినకర్మకు ఆర్థిక సహాయం 50 కేజీల బియ్యం ను గురువారం ఉదయం మెదక్ జిల్లా కాంగ్రెస్ నాయకులు బుడ్డ భాగ్యరాజ్, చందాయిపేట తాజామాజీ సర్పంచ్ స్వర్ణలత లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.పి, పి.ఎం.పి డాక్టర్లు అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ అప్సర్ భాయ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు కొత్తపల్లి నర్సింగరావు, గుర్రం రాము, గుడిసె సిద్ధిరాములు, పోడేటి స్వామి తదితరులు ఉన్నారు.

## ఈదుల్ ఫితర్ (రంజాన్)నమాజ్ వేడుకల కోసం

# మూడు రోజుల నుండి ఈద్గాలో పారిశుద్ధ్య కార్యక్రమం

(ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి)షేక్ షాకీర్: హాలియా:మార్చి:27



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం హాలియా మున్సిపాలిటీ లోని ఈద్గా ఖబ్రస్థాన్ నందు రేపు సోమవారం రోజున జరగబోయే ఈదుల్ ఫితర్ (రంజాన్)నమాజ్ వేడుకల కొరకు గత మూడు రోజుల నుండి ఈద్గాలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టడం జరుగుతున్నవి, అదే విధంగా ఈ రోజు జేసిబి సహాయంతో కంప చెట్లు, పనికిరాని చెట్లు తొలగించడం తో పాటుగా ల్యాండ్ లెవెలింగ్ పని చేయించడం జరిగినది ఈ కార్యక్రమంలో ఈద్గా కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ బాబుద్దిన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు మాజహర్ మొహియొద్దీన్ పాల్గొనడం జరిగినది...





# సింజెంటా కంపెనీ వారి ఆధ్వర్యంలో మామిడి రైతుల అవగాహన సదస్సు

ప్రజాగంతుక న్యూస్ రాయికల్

రామాజీపేట గ్రామములో శ్రీ సాయి గణేష్ సీడ్స్%ఄ%పెస్టిసైడ్స్ వారి ఆధ్వర్యంలో సింజెంటా కంపెనీ వారి ఫీల్డ్ మార్కెటింగ్ మేనేజర్ మృదుల మాట్లాడుతూ గత మూడు, నాలుగు సంవత్సరాలుగా మామిడి తోటలో ఆశించిన దిగుబడి రావడం లేదని దీనికి గాను కంపెనీ వారు జూన్, జూలై మాసాల నుండి చేయవలసిన పనులు మరియు ఏ నెలలలో ఎటువంటి పోషకాలు మొక్కకి అందించాలి, కొమ్మ కత్తిరింపులో చేయవలసిన మేళకువలు, పూత పిందె సమయములో వ్యాది దశను ముందుగానే పసిగట్టి దానికి సంబందించిన పిచికారి పనులు సరైన సమయం లోపల ఉండే విదముగ తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. అలాగే సదరు రైతుల నుండి వివిద రకాల సమస్యల గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది. అలాగే వాటి రక్షణకై తగు చర్యలు తీసుకోవాలి అని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమంలో డీలర్లు రాజావీర్,గంగాధర్ కంపెనీ ప్రతినిధులు టెరిటరీ మేనేజర్ అశోక్ మరియు ఎండిఓ నరేందర్, శ్రీనివాస్ మరియు రైతులు తదితర గ్రామ రైతులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని పల్కపల్లి గ్రామంలోని గుడిబండ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు

పోలిశెట్టిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / అచ్చంపేట :-



అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ త్వరగా కోలుకోవాలని పల్కపల్లి గ్రామంలోని గుడిబండ రామలింగేశ్వర స్వామి దేవాలయం లో పోలిశెట్టిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు గట్టు మురళీధర్ రెడ్డి,గంట్ల సునీల్ కుమార్, ఆకారపు నాగరాజు, ఆకారపు అంజి,ఆకారపు పరమేష్, వస్పుకుల బిచ్చయ్య, రమేష్, అడిమయ్య, రేణయ్య, సైదులు,మల్లేష్, వెంకటయ్య గౌడ్, రాజేందర్, బాలస్వామి,ప్రవీణ్ రెడ్డి,వస్కుల నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

# ఆవుల రాజిరెడ్డి జన్మదినం సందర్భంగా పండ్లు పంపిణీ.

చేసిన గూడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉషగోని శంకర్ గౌడ్.
శివంపేట.ప్రజా గొంతుక న్యూస్, మార్చ్ 27 :



మెదక్ జిల్లా. శివంపేట మండలం, గూడూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉషగొని శంకర్ గౌడ్, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అవుల రాజిరెడ్డి జన్మదినం సందర్భంగా దొంతి గ్రామంలోని గల బేతాని సంరక్షణ అనాధాశ్రమంలో పండ్ల పంపిణీ, బిస్కెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు, హమీద్, నర్సింలు, ఇంత్యాస్ తదితరులు పాల్గొన్నారు.

# మండల కేంద్రమైన శివంపేటలో ఆవులరాజిరెడ్డి జన్మదినవేడుకలు.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 27 :



మెదక్ జిల్లా.నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పీసీసీ ప్రధాన కార్యదర్శి పేదల పెన్నిధి ప్రతి కార్యకర్తను పేరుపేరునా పలకరించే గొప్ప నాయకుడు ఆవుల రాజిరెడ్డి జన్మదినం సందర్భంగా మండల కేంద్రమైన శివంపేటలో ప్రధాన రహదారిపై కేకు కట్ చేసి సుమారు 400 బైక్లు తో బైక్ ర్యాలీని ప్రారంభించిన కాంగ్రెస్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్త, వెంకటరామిరెడ్డి, కరుణాకర్ రెడ్డి, మాధవ రెడ్డి. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి,కమలా పూల్ సింగ్ ,యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అక్బర్,వారాల గణేష్,ఎస్టీ సెల్ అధ్యక్షుడు తిరుపతి రాథోడ్ ,గౌరీశంకర్, బి.అంజయ్య,కాముని శ్రీనివాస్, రాఘవరెడ్డి,దొంతి శ్రీనివాస్, ఎత్తేశం,అరుణ్, షేకలి వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన మాజీ జడ్పీ చైర్పర్సన్ / గద్వాల నియోజకవర్గ ఇన్చార్జి సరిత అమ్మ.

మాజీ మున్సిపల్ చైర్మన్ కేశవులు,ఎస్ ఆర్ జి గజముఖ మహేష్ యూత్ ఆధ్వర్యంలో,
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి27( ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా కేంద్రంలో ఎస్.ఆర్.జి గజముఖ మహేష్ యూత్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని మాజీ జడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ జిల్లా కేంద్రంలో రెండవ రైల్వే గేట్ సమీపం బీరెల్లి రోడ్డు దగ్గర ఎస్ ఆర్ జి గజముఖ మహేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రం ను ప్రారంభించారు. మాజీ జడ్పీ చైర్ పర్సన్ సరిత తిరుపతయ్య, మాజీ మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కోటేష్,పెద్దపల్లి రాజశేఖర్ రెడ్డి, ఎన్టీఆర్ జగదీష్, జమ్మిచెడు ఆనంద్ గౌడ్, చేపల చిన్న, పులిపాటి వెంకటేష్, దడవాయి నరసింహులు తదితరులుఉన్నారు.




## దశదినకర్మలో పాల్గొని నివాళులర్పించిన పినపాక

# మండల అధ్యక్షు లు గొడిశాల రామనాథం గారు..

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు.

పినపాక మండలం బయ్యారం పంచాయతీ పోతురెడ్డిపల్లి గ్రామానికి చెందిన తాటి రత్తాలు దశదిన కర్మలో పాల్గొని, నివాళులు అర్పించిన పినపాక మండలం కాంగ్రెస్ అధ్యక్షులు గొడిశాల రామనాదం..

# విస్వావసు నామ సంవత్సర నూతన పంచాంగము ఆవిష్కరణ చేసిన...

అయిజ పట్టణంలో,బీజేపీ జోగులాంబ గద్వాల జిల్లామాజీఅధ్యక్షులు యస్.రామచంద్రారెడ్డి,
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 27( ప్రజా గొంతుక ):



ధూప దీప నైవేద్య అర్చక సంఘము జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు చక్రవర్తి స్వామి ఏర్పాటు చేసిన నూతన పంచాంగ ఆవిష్కరణ కార్యక్రమం కు విచ్చేసిన రామచంద్రారెడ్డి ఆవిష్కరణ చేసి అనంతరం వారు మాట్లాడుతూ ...ఈ విశ్వావసు నామ సంవత్సరం చాలా బాగుంది అని ముఖ్యముగా దైవనామం చేసిన వారికి చాలా బాగుటుంది అని ఈ సంవత్సరం మన భారతదేశం అభివృద్ధి లో శరవేగంగా దూసుకెలుతుంది అని వర్షాలు బాగా కురుస్తాయి అని కర్షకులు, కార్మికులు, మహిళా, యువత, వేతన జీవులు, రాజకీయ నాయకులకు , అన్ని వర్గాలకు బాగా ఉండాలని ముక్కోటి దేవతలను కోరుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమం లో..... అర్చక సంఘము వనపర్తి జిల్లా అధ్యక్షులు లక్ష్మి కాంత్ స్వామి, అశోక్ స్వామి, గిడ్డయ్య స్వామి, లక్ష్మణ్ గౌడ్, తెలుగు నర్సింహా, శివ ప్రసాద్ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

# పేదింటి అమ్మాయి వివాహానికి ఆర్థిక సహాయం.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్



లయన్స్ క్లబ్ ఆఫ్ సుల్తానాబాద్ ఆధ్వర్యంలో గురువారం మున్సిపల్ పరిధిలోని పూసాల గ్రామం నిరుపేద పద్మశాలి కుటుంబానికి చెందిన వెంగళ రమ తండ్రి వెంగళ రాజేశం 12 సంవత్సరాల క్రితం అకాల మరణంతో మానవతా దృక్పథంతో వెంటనే స్పందించిన అప్పటి పద్మశాలి సంఘం అధ్యక్షులు లయన్ వలస నీలయ్య తన సొంత డబ్బుతో అమ్మాయి పెళ్లి ఖర్చుల నిమిత్తం 13 వేల రూపాయల నగదును 2013 సంవత్సరంలో ఇద్దరి పేరుపై బ్యాంకులో సంయుక్త ఖాతాను తెరిచి నేటి రోజున మ్యాచురిటీ గడువు ముగియడంతో బ్యాంకు నుండి వచ్చిన 32 వేల నగదును క్లబ్ సభ్యుల సమక్షంలో వెంగళ రమకు అందజేశారు. ఈ సందర్భంగా వెంగళ రమ సంతోషాన్ని వెలిబుచ్చుతూ వలస నీలయ్యతో పాటు లయన్స్ క్లబ్బుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు మాటేటి సంజీవ్ కుమార్, జిల్లా కో-ఆర్డినేటర్ మాటేటి శ్రీనివాస్, కార్యదర్శి పిట్టల వెంకటేశం, సభ్యులు తమన్నవేని సతీష్, పల్ల అనిల్ కుమార్, నాగమల్ల ప్రశాంత్ కుమార్, చకిలం వెంకటేశ్వర్లు, పల్ల శరత్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి వేళ పెద్దపల్లి పట్టణం పరిసరాల్లో పోలీస్ కమీషనర్ ఆకస్మిక తనిఖీ.

ప్రజా గొంతుక న్యూస్/రామగుండం



రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా బుధవారం అర్ధరాత్రి పెద్దపల్లి లోని సాగర్ రోడ్డు ప్రాంతం లో పెద్దపల్లి పోలీస్ వారు నిర్వహించిన కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమంలో భాగంగా ఎల్లమ్మ చెరువు కట్ట ప్రాంతం, మున్సిపాల్ కాంప్లెక్స్ ఏరియా ప్రాంతాలు పట్టణంలో ని ఏటీమ్ సెంటర్ లను ఆకస్మికంగా సందర్శించారు. అర్ధరాత్రి సమయంలో బయట తిరుగు తున్న వారిని ఆపి వారితో మాట్లాడారు. ప్రధానంగా శాంతి భద్రత పరిరక్షణలో భాగంగా తీసుకుంటున్న ముందస్తు చర్యల్లో భాగంగా స్థానిక పోలీసులు చేపడుతున్న పోలీస్ పెట్రోలింగ్ తోపాటు, రాత్రి సమయంలో అనుమానాస్పదంగా తిరిగే వారి గురించి, గంజాయి, మద్యం సేవించే తిరిగే ఆకతాయిల గురించి, ఎల్లమ్మ చెరువు కట్ట వద్ద నుండి డ్రోన్ ద్వారా ఆ చుట్టూ ప్రక్కల ప్రాంతాలలో ఎవరైనా ఉన్నారా అని పరిశీలించారు .ఎటిఎం సెంటర్ లను సందర్శించి అలారం సిస్టమ్, సిసి కెమెరాల పని తీరు, ఇతర భద్రత విషయాలపై సెక్యూరిటీ గార్డ్ తో మాట్లాడి అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. అదేవిదంగా పెద్దపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని అన్ని బ్యాంకులలో అలారం సిస్టం, సీసీ కెమెరాలు పనితీరు, సెక్యూరిటీ గార్డ్స్, ఇతర భద్రత పరమైన ఏర్పాట్లు అని సరిగా ఉన్నాయా లేదా అనేది స్వయంగా వెళ్లి తనిఖీ చేసి సంబందించిన అధికారులతో మాట్లాడి భద్రత చర్యలు సరిగా లేని బ్యాంకు లలో ఏర్పాటు చేసే విధంగా చూడాలని అధికారుల ను ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలు అనుసరించి మద్యం షాపులు, ఇతర వ్యాపార సంస్థలు పాటిస్తున్న సమయపాలనపై పోలీస్ కమిషనర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

# తెల్ల రేషన్ కార్డుదారులు అలర్ట్..ఈ పని చేయకుంటే ఏప్రిల్ నుంచి ఉచిత రేషన్ అందదు

-వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ సోషల్ మీడియా ఇంచార్జ్,మైనార్టీ నాయకుడు మహమ్మద్ అలీ
ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్)



కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల అనేక పథకాలకు ఆధార్ కార్డు,రేషన్ కార్డు లేదా బిపిఎల్ కార్డు అవసరం.మీ ఈ-కెవైసి ఇప్పటికే పూర్తయి ఉంటే,ప్రభుత్వం మీకు ఈ పథకం ప్రయోజనాలను అందించడం సులభం అవుతుంది.ఈకేవైసి చేయకపోతే ప్రభుత్వం అందించే రేషన్ ఆగిపోవచ్చు..రేషన్ కార్డ్ హోల్డర్లకు ఒక ముఖ్యమైన అలర్ట్.మీరు ఇప్పటివరకు ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయకపోతే 7 రోజుల్లోపు దాన్ని పూర్తి చేయండి.లేకుంటే ఏప్రిల్ నుండి మీకు రేషన్ ప్రయోజనాలు లభించడం ఆగిపోతుంది.రేషన్ కార్డ్ హోల్డర్ నిర్దేశించిన తేదీలోపు కేవైసీ పూర్తి చేయకపోతే,అటువంటి సభ్యుల పేర్లు రేషన్ కార్డు నుండి తొలగించనున్నారు.ఆ సభ్యులకు ఆహార ధాన్యాల పంపిణీ లేకుండా పోతుంది.రాష్ట్రంలోని రేషన్ కార్డుదారులు ఈ కేవైసీ చేయించుకోవడానికి వారి పీడీఎస్ దుకాణం లేదా డీలర్‌ను సంప్రదించవచ్చు.లబ్ధిదారుడు వేరే రాష్ట్రంలో నివసిస్తుంటే,ఆధార్ సీడింగ్ కోసం అతను తన సొంత రాష్ట్రానికి తిరిగి వెళ్లవలసిన అవసరం లేదు.లబ్ధిదారులు వారు ఉన్న చోట నుండి సమీపంలోని ప్రజా పంపిణీ వ్యవస్థ దుకాణానికి వెళ్లి ఈ-పిఓఎస్ యంత్రం ద్వారా ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయవచ్చు.ఈ కేవైసీ ప్రక్రియను పూర్తి చేయడం వల్ల అర్హత ఉన్నవారికి మాత్రమే ప్రయోజనం చేకూరుతుంది. నకిలీ రేషన్ కార్డు ఎవరి పేరు మీదైనా ఉంటే,దానిని తొలగించవచ్చు.ఈ కేవైసీ ప్రక్రియ కింద ప్రతి రేషన్ కార్డు సభ్యుడు తన పేరు,పుట్టిన తేదీ మొదలైన వాటిని తన ఆధార్ డేటాతో సరిపోల్చాలి.నకిలీ కార్డుల ఏరివేతలో భాగంగా దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాల్లో ఈ ప్రక్రియ కొనసాగుతుంది.



# కొండగట్టు అంజన్న ఆలయంలో రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్

ప్రజా గొంతుక/మల్యాల మల్యాల మండలం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని రాష్ట్ర బీసీ కమిషన్ చెర్మైన్ నిరంజన్ , బీసీ కమిషన్ సభ్యులు జయప్రకాశ్ ,సురేందర్ , బాలలక్ష్మి దర్శించుకున్నారు.వారికి ఆలయ అధికారులు, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం అర్చకులు వారిని ఆశీర్వదించి, తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారి వెంట ఆర్డిఓ మధుసూదన్ రావు , డిపిఓ రఘువరన్ , మల్యాల తహశీల్దార్ మునిందర్ ,అధికారులు తదితరులు పాల్గొన్నారు

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం ఓదెల మండలంలోని కనగర్తి (కందులపల్లి) లో సినియర్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి కాంగ్రెస్ నాయకులు కందుల సదాశివు, శ్రీనివాస్ తండ్రి కందుల వెంకటయ్య పెద్దకర్మ మృతుడు వెంకటయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి, మృతిడి చిత్ర పటానికి పువ్వుల మల వేసి తన ప్రగాఢ సానుభూతి తెలిపిన కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ములా ప్రేమ్ సాగర్ రెడ్డి, పెద్దపల్లి మండల మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్, పోత్కపల్లి సింగిల్ విండో చైర్మన్ ఆళ్ళ సుమన్ రెడ్డి, తిమ్మాపూర్ మాజీ ఎంపీపీ శ్రీగిరి రంగారావు, ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ రెడ్డి, గుండ్లపల్లి మాజీ సర్పంచ్ పుపల్ల శంకర్, కనగర్తి మాజీ ఎంపీటీసీ చిప్పరి సరమ్మ రాజయ్య, నీటి సంఘం మాజీ అధ్యక్షులు కోట సత్యనారాయణ రెడ్డి, మడక మాజీ ఎంపీటీసీ రాపోలు హనుమంతరావు, శానగొండ మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ కొట్టే దేవేందర్ మరియు నాయకులు దొడ్ల బాపురావు, కందుల అశోక్, కాశిరెడ్డి మహేందర్ రెడ్డి, పరిపాటి రమణ రెడ్డి, మద్దికుంట తిరుపతి, పెద్దిరెడ్డి భగవన్ రెడ్డి, మేక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సీఎంను కలిసిన బొడ్డు ప్రవీణ్



ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం , తాడిపల్లి లో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి నివాసంలో జగనన్నను తెలంగాణ రాష్ట్ర వైయస్సార్ జగన్ అభిమాని బొడ్డు ప్రవీణ్ కలిసారు. 15 సంవత్సరాలుగా పార్టీ గురించి పనిచేస్తున్న నన్ను గుర్తించాలని వారిని అన్ని విధాలుగా మీ సపోర్టు మీ ఆశీర్వాదం తెలంగాణ అభిమానులు ఉండాలని,తెలంగాణలో అభిమానంతో చేసినటువంటి కార్యక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా జగనన్న నీకు నేను అన్ని విధాలుగా అండగా ఉంటానని , ఎప్పుడు ఏ సహాయం కావాలన్నా నేను ఉన్నానని పార్టీ నీకు సపోర్ట్ గా ఉంటుందని ధైర్యం చెప్పడం జరిగినది. జగనన్న కలవడం చాలా ఆనందంగా ఉంది మంచి మనసున్న నాయకుల్ని కలవడం చాలా సంతోషకరమైన విషయం ఎప్పుడు ఏం కావాలన్నా జగనన్న కలువచ్చని చెప్పడం నాకు జన్మ ధన్యమైందని బొడ్డు ప్రవీణ్ మీడియాకు తెలియజేశారు.



# డాక్టరేట్ అందుకున్న కనకరాజుకు సన్మానం...

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంజనగామ జిల్లా, బచ్చన్నపేట మండలం ,చిన్నరామన్ చర్ల గ్రామం కు చెందిన రచయిత గాయకులు కేమిడి కనకరాజు (కె.కె.రాజు)కి తమిళనాడు రాష్ట్రం పాండిశ్చరి లో జరిగిన యునైటెడ్ నేషన్-ఇంటర్నేషనల్ పీస్ యూనివర్సిటీ వారు కళారంగంలో అందిస్తున్న సేవకులకు గుర్తింపుగా గౌరవ డాక్టరేట్ చిన్న వయసులోరావడం పట్ల సంతోషంవ్యక్తం చేసారు. గ్రామ మాజీసర్పంచ్,యం.డిఖలీలాబేగం-అజామ్,యం.పి.టి.సి గుర్రాల లలిత నర్సిరెడ్డి, పుర్మ జోగారెడ్డి ,మాజీ ఉప సర్పంచ్ గుర్రాల సిద్దారెడ్డి నిమ్మ లింగారెడ్డి,బండారి అశోక్ , మల్గ సిద్దులు గుడికందుల సోములు గుండ సురేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బానుచంర్ కార్యదర్శి అభినందనలు తెలియజేసారు ఈ యొక్క కార్యక్రమంలో కరుణాకర్,మల్లయ్య పోశయ్య,ఆదాం,తదితరులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి సోదరభవానికి ప్రతీక రంజాన్.



ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్ సుల్తానాబాద్ పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మంటపంలో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని గురువారం రోజున ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆధ్వర్యంలో అధికారికంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు.తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా హైదరాబాద్ లో ఉన్నందున ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు .సోదర భావానికి ప్రతీక రంజాన్ అని ఎమ్మెల్యే కొనియాడారు..ముస్లిమ్ మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వంకట్టుబడి ఉంటుందని, మత సామరస్యానికి సుల్తానాబాద్ పట్టణంలో మొదటి నుండి అన్ని వర్గాల ప్రజలు సమైక్యత, సోదర భావంతో ఉంటూ ఎప్పుడు ఏ చిన్న విభేదాలు లేకుండా పండుగలను జరుపుకోవడం గొప్ప విషయమని అభినందించారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో మరియు మండలంలో మసీదుల అభివృద్ధికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.మత సామరస్యానికి సోదరభవానికి ప్రతీక రంజాన్.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.సుల్తానాబాద్ పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మంటపంలో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని గురువారం రోజున ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆధ్వర్యంలో అధికారికంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు.తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా హైదరాబాద్ లో ఉన్నందున ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు .సోదర భావానికి ప్రతీక రంజాన్ అని ఎమ్మెల్యే కొనియాడారు..ముస్లిమ్ మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వంకట్టుబడి ఉంటుందని, మత సామరస్యానికి సుల్తానాబాద్ పట్టణంలో మొదటి నుండి అన్ని వర్గాల ప్రజలు సమైక్యత, సోదర భావంతో ఉంటూ ఎప్పుడు ఏ చిన్న విభేదాలు లేకుండా పండుగలను జరుపుకోవడం గొప్ప విషయమని అభినందించారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో మరియు మండలంలో మసీదుల అభివృద్ధికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేణు , గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, స్థానిక తహసీల్దార్ బి . రామచంద్ర రావు ,ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, ముస్లిం మత పెద్దలు, మైనారిటీ సోదరులు, కాంగ్రెస్ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ 43వ , ఆవిర్భావదినోత్సవం సందర్భం.

ప్రజా గొంతుక న్యూస్, మార్చి 27 (ప్రతినిధి



పోలే మల్లయ్య మర్రిగూడ): మర్రిగూడ మండలంలోని అన్ని గ్రామాల తెలుగుదేశం పార్టీ ప్రజలకు తెలియజేయునది ఏమనగా తేదీ. 29/ 3 /20 25శనివారం తెలుగుదేశం పార్టీ 43వ, ఆవిర్భవ దినోత్సవం సందర్భంగా మర్రిగూడ మండల కేంద్రంలో టిడిపి మండల అధ్యక్షులు దోమల వెంకన్న గారిచే టిడిపి జెండా ఆవిష్కరణ జరుపబడును, అన్ని గ్రామాల టిడిపి కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జెండా ఆవిష్కరణ చేయగలరని పార్టీ కార్యకర్తలకు తెలుగుదేశంమండల ప్రధాన కార్యదర్శి పుప్పాల యాదయ్య, పోలే మల్లయ్య, వీరవల్ల మల్లేష్, కాసర్ల అంజయ్య, చిన్న, ముద్ద శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు.

# పుట్టినరోజు శుభాకాంక్షలు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):




వరంగల్ జిల్లా కరీమాబాద్ కు చెందిన తమ్ముడు బిజెవైఎం యూత్ నాయకుడు గొడిశాల కార్తీక్ గౌడ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు. వికసించే పుష్పం వెదజల్లే పరిమళంల,జీవితం అంతులేని అవకాశాలను మనకు తెస్తుంది. అవధులు లేని ఆనందాన్ని మనకు పంచుతుంది ఈ అవకాశాలను అందిపుచ్చుకొని రాబోయే సంవత్సరం జీవితాన్ని సుఖమయం చేసుకోవాలని నిండు మనసుతో కోరుకుంటూ,రంగురంగుల పువ్వులు విరిసేది వసంతంలోని అందరికీ ఆనందాన్ని ఇచ్చేది నీ స్నేహమే అందుకే నీ పుట్టినరోజు అంట అందరికీ బోలెడంత ఇష్టం. ప్రతి పుట్టినరోజు నీకు రెట్టింపు సంతోషాన్ని అందించాలని కోరుకున్నవి అన్ని జరగాలని ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు.



# రామ్ చరణ్ బర్త్ డే సందర్భంగా గంజిపేట రాజేష్ బ్లడ్ ఇచ్చారు.

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 27( ప్రజా గొంతుక):

గద్వాల జిల్లా కేంద్రంలో నేడు రామ్ చరణ్ బర్త్ డే సందర్భంగా... జిల్లా హాస్పిటల్ లో గద్వాల గంజిపేటకు చెందిన రాజేష్ బ్లడ్ డొనేషన్ ఇస్తూ... ఆయన మాట్లాడుతూ... చాలామందికి హెల్త్ పరంగా మరియు యాక్సిడెంట్ అయినవారికి బ్లడ్ కావాలని చాలామంది ఏ ప్లస్ బి ప్లస్ రక్తం అడుగుతూ ఉంటారు. ప్రతి ఒకరు కూడా బ్లడ్ ఇవ్వడం చాలా మంచిది, ఆర మనం కాపాడిన వాళ్ళం అవుతాం అన్నారు. బ్లడ్ సెక్షన్ రాకేష్ తదితరులు ఉన్నారు.

# స్కూల్ విద్యార్థులకు ఫోక్సో చట్టంపై అవగాహన కార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్ మార్చి 27 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా(



కొత్తగూడెం )ఫోక్సో చట్టం అనేది పిల్లలపై లైంగిక దాడులను నిరోధించడానికి భారత ప్రభుత్వం చేసిన చట్టం. దీని గురించి అవగాహన కార్యక్రమం కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని రామవరం మోడ్రన్ ఇక్రా స్కూల్ లో నిర్వహించారు. ఈ ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో షీ టీం ప్రత్యేక అధికారిని రమాదేవి మాట్లాడుతూ ఫోక్సో చట్టం అంటే ఏమిటి? పిల్లలపై లైంగిక దాడుల నిరోధక చట్టం 2012లో భారత ప్రభుత్వం ఆమోదించింది. ఈ చట్టం 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలను లైంగిక వేధింపులు మరియు లైంగిక దాడుల నుండి రక్షిస్తుంది. ఈ చట్టం కింద, పిల్లలపై లైంగిక దాడులకు పాల్పడేవారికి కఠినమైన శిక్షలు ఉంటాయి. అవగాహన కార్యక్రమం ఎందుకు అవసరం? పిల్లలపై లైంగిక దాడులు చాలా తీవ్రమైన సమస్య. పిల్లలు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు మరియు సమాజంలోని ఇతర సభ్యులకు ఈ చట్టం గురించి అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. అవగాహన కార్యక్రమాల ద్వారా, పిల్లలను లైంగిక దాడుల నుండి రక్షించవచ్చు పిల్లలకు గుడ్ టచ్ బాడ్ టచ్ గురించి విద్యార్థులకు వివరించారు .బాధితులు మైనర్ అయితే తల్లిదండ్రులు ఎలాంటి భయం లేకుండా పోలీసులను ఆశ్రయించాలని అట్టి వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని తల్లిదండ్రులు టీచర్లు తమ పిల్లలకు సమాజంలో జరిగే మంచి చెడుల గురించి అవగాహన కల్పించడం వలన నేరాలను అరికట్టవచ్చని తెలియజేశారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ బాసిత్ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థులు సెల్ ఫోన్ లను జ్ఞానసమపార్జన కోసమే వినియోగించాలని తల్లిదండ్రు పిల్లలని చిన్ననాటి నుంచి నైతిక విలువలు కలిగి జీవించేలా వారిని పెంచాలని అన్నారు ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నాగయ్య, రాజు, ప్రధాన ఉపాధ్యాయులు పర్వీన్ సుల్తానా, నీల, లక్ష్మీ ప్రసన్న ,నుస రత్ ,సల్మా, కాజా, తదితరులు పాల్గొన్నారు

# డయల్ యువర్ డిఎంకార్యక్రమం

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ మణుగూరు డిపో ఆధ్వర్యంలో రేపు 28.03.2025 డయల్ యువర్ డిఎం కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ శ్యాంసుందర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు మండలం. ప్రజా గొంతుక ప్రతినిధి నక్కల శ్రీనివాసరావు.




ఈ సందర్భంగా మాట్లాడుతూమణుగూరు డిపో పరిధిలోని కరకగూడెం లిపినపాక బయ్యారం అశ్వాపురం తదితర మండలాలలోని గ్రామాల ప్రజలు తమసలహాలను సూచనలను సమస్యలను సాయంత్రం 3 గంటల నుండి 4 గంటల మధ్యలో ఫోన్ ద్వారా తెలియజేయవచ్చును అన్నారు. ఫోను చేయాల్సిన నెంబర్ 9959225963 కి డయల్ చేయవచ్చును అన్నారు.

# తొమ్మిదిరేకుల మాజీ ఎంపీటీసీ

## నాగిళ్ళ యాదయ్యకి మాతృ వియోగం

పరామర్శించిన బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్

ప్రజా గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరో (రాజమోని. రవీందర్ గౌడ్)



షాద్ నగర్ నియోజకవర్గం, కేశంపేట మండలం, తొమ్మిదిరేకుల గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నాగిళ్ళ యాదయ్య మాతృమూర్తి లక్ష్మమ్మ అనారోగ్యంతో బుధవారం సాయంత్రం,కన్నుమూశారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ యువనాయకులు వై. రవీందర్ యాదవ్ వారి స్వగృహానికి వెళ్లి, పార్థివదేహానికి పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ లక్ష్మీనారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు మురళీధర్ రెడ్డి, స్థానిక నాయకులు తదితరులు ఆయన వెంట ఉండి పరామర్శించారు.

# మధ్యాహ్నం బయట తిరగకపోవడమే మంచిది డా.రాజీవ్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి / హైదరాబాద్ :-



అత్యవసరమైతే బయటకు రావాలని, మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు బయట తిరగొద్దని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ హెచ్చరించింది. రానున్న రెండు రోజుల్లో రాష్ట్రంలో 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరగనున్నట్లు హైదరాబాద్ వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని డా.యం రాజీవ్ అన్నారు.రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు. దాహంగా లేకపోయిన తగినంత నీళ్లు తాగాలని, ఇంట్లో తయారు చేసిన లెమన్ వాటర్, మజ్జిగ, పళ్ల రసాలు సేవించాలని, బయటకు వెళ్లేటప్పుడు వాటర్ వెంట తీసుకువెళ్లాలని తెలిపారు. సీజనల్ పళ్లను, కూరగాయలను ముఖ్యంగా నీటి శాతం ఎక్కువగా ఉండే వాటర్ మిలన్, మస్క్ మిలన్, సంత్రాలు, గ్రేప్స్, ఫైనాపిల్, కీరదోస వంటివి ఎక్కువ తీసుకోవాలని పేర్కొన్నారు. బయటకు వెళ్లేటప్పుడు గొడుగు, క్యాప్, టవల్ వంటివి తలకు ఎండ తగలకుండా చుట్టుకోవాలని, అలాగే ఎండ వేడిని తట్టుకునేలా లేత రంగు కాటన్ దుస్తులనే ధరించాలని తెలిపారు. బయటకు వెళ్లేటప్పుడు షూస్, చెప్పులు తప్పకుండా ధరించాలన్నారు. అవసరమైతేనే బయటకు రావాలని, ఇంట్లో ఉన్నప్పుడు పగటి వేళ డోర్లు కిటికీలు తెరిచిఉంచొద్దని, ఎండ లేని టైంలో వెంటిలేషన్ తెరిచిపెట్టుకోవాలని తెలిపారు. ముఖ్యంగా వంటగదిలో వెంటిలేషన్ ధారాళంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొంది. బయటకెళ్లే పనులు ఉదయం, సాయంత్రం పూట మాత్రమే పెట్టుకోవాలని సూచించారు.అప్రమత్తంగా ఉండాలి..మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు బయట రాకూడదని, ఆల్కహాల్, టీ, కాఫీ, సాఫ్ట్ డ్రింక్స్, షుగర్ ఎక్కువ ఉండే పదార్థాలతో పాటు, హై ప్రోటీన్, మసాలా, నూనె పదార్థాలు తినకూడదని తెలిపారు. వాంతులు, చర్మం ఎర్రగా మారడం, తలనొప్పి, గుండె దడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటే వెంటనే దగ్గరలోని వైద్యులను సంప్రదించాలని సూచించారు. వాతావరణ సమాచారం కోసం పేపర్ , టీవీ, రేడియోలలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటూ ఉండాలని, లేదా ఐఎండీ వెబ్సైట్ ను సంప్రదించాలన్నారు.

# పోలీస్ వ్యవస్థపై చర్చించిన ఎమ్మెల్యే నాగరాజు కృతజ్ఞతలు


మాజీ సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):



అసెంబ్లీలో పోలీసుల మీద బురద జల్లడం తప్ప వారికి గత బిఆర్ఎస్ ప్రభుత్వం పది సం.లో చేసిన న్యాయం ఏముంది.గతం గుర్తుచేసుకొని మాట్లాడాలి పోలీసులు ఎప్పుడూ వారి పరిధి దాటి పనిచేయరు.వారికి ఇచ్చిన కర్తవ్యాన్ని మాత్రమే నిర్వహిస్తూ ముందుకు వెళ్తారు అనడం సంతోషకరమని పిసిసి సోషల్ మీడియా మాజీ రాష్ట్ర కోఆర్డినేటర్ అడుప మహేష్ అన్నారు.పోలీసుల కుటుంబాలకు యాబై ఎకరాలు కేటాయించి హోంగార్డు నుంచి ఐపీఎస్ అధికారి వరకు వారి పిల్లలకు భద్రత కల్పించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు.నేను 35 ఏళ్ళ పోలీస్ సర్వీస్ పూర్తి చేసుకొని వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలిచి అసెంబ్లీకి వచ్చాను.కాంగ్రెస్ ప్రభుత్వంలో ట్రాన్స్ జెండర్స్ ట్రాఫిక్ సిగ్నల్ వద్ద భిక్షాటన చేసుకుంటూ బ్రతుకుతున్న వారిని భారతదేశంలో ఏ రాష్ట్రం లో చేయని విధంగా మన తెలంగాణ రాష్ట్రంలో ట్రాన్స్ జెండర్ లను ట్రాఫిక్ హోంగార్డులుగా ఉద్యోగ అవకాశం కల్పించి గొప్ప నిర్ణయం తీసుకున్న సీఎం రేవంత్ రెడ్డి కి మరియు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రతిపక్షాలు మాట్లాడే ముందు ఒకసారి ఆలోచించుకొని ప్రభుత్వానికి ఒక అర్థవంతమైన సూచనలు సలహాలు చేయాలన్నారు.గత పది సంవత్సరాలలో బిఆర్ఎస్ ప్రభుత్వం పోలీస్ వ్యవస్థను ఏ విధంగా వాడుకుంది అని ప్రజలందరికీ తెలుసు అన్నారు.నేను ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్నప్పుడు నా దగ్గర భీమ్ సింగ్ అనే కానిస్టేబుల్ నక్సలైట్ల కాల్పుల్లో మరణించాడు.అప్పుడు వారి కుమార్తె మైనర్ ఆ అమ్మాయి మేజర్ అయ్యాక 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పాడ్డాక.బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వారి దగ్గరికి వెళితే ఎవరూ పట్టించుకోలేదు.మన ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక సీఎం రేవంత్ రెడ్డి గారి దృష్టికి తీసుకువెళ్లగానే వారు వెంటనే స్పందించి వెంటనే ఉద్యోగాన్ని ఇచ్చారు. అలాంటి మంచి నాయకత్వం కలిగిన వ్యక్తి మన సీఎం రేవంత్ రెడ్డి కి నా తరపున వారి కుటుంబ సభ్యుల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియ జేశారు.బయట రాష్ట్రాల నుంచి వస్తున్న గంజాయి భయంకరంగా వివిధ రూపాల్లో వచ్చేది నేడు ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డాక గంజాయిని కట్టడి చేసి యువత చెడుదారి పట్టకుండా మంచి ఆలోచనలు చేస్తూ వస్తున్నారు.రాష్ట్రంలో మహిళల భద్రత కోసం అదనంగా మహిళా పోలీస్ స్టేషన్లు ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మంత్రి శ్రీధర్ బాబు ను కోరారు.సోషల్ మీడియా మాధ్యమాలలో అశ్లీల ఫొటోలు వీడియోలకు దీనివల్ల పిల్లలు చెడిపోయి వాటికి బానిసలు అవుతున్నారు. దానిమీద రాష్ట్ర పోలీస్ యంత్రాంగం ప్రత్యేక దృష్టి సారిస్తూ ఇలాంటివి కట్టడి చేస్తూ నేరం జరగబోయేది జరిగినాక ఎలా చర్యలు తీసుకోవాలని దాని మీద అధ్యయనం చేస్తూ ముందుకు వెళ్తున్నారని మహేష్ అన్నారు

# పియంశ్రీ మూడవ దశ పాఠశాలల భౌతిక అంశాల పరిశీలన

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 27( ప్రజా గొంతుక):



గద్వాల్ జిల్లా మల్దకల్ మండలం లో కేంద్రప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించబడే ప్రియం శ్రీ స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా ప్రాయోజిత స్కీమ్ దశ-3 నకు షార్ట్ లిస్ట్ చేయబడిన పాఠశాలలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అమరవాయి,బిజ్వారం,ఎల్కూర్,తాటికుంట,కెజిబివి మల్దకల్ ల యందు భౌతిక అంశాల పరిశీలన కార్యక్రమం మండల విద్యాధికారి జి. సురేష్,జి హెచ్ ఎం నరసింహా స్వామి, జాకీర్ హుస్సేన్ ల ఆద్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజా గొంతుక



# ప్రభుత్వ భూములను కబ్జా చేస్తే క్రిమినల్ కేసులు తప్పవు హైడ్రా కమిషనర్ రంగనాథ్

శంషాబాద్ ప్రతినిధి, మార్చి 27, ప్రజా గొంతుక



రాజేంద్రనగర్ నియోజకవర్గం పరిధిలోని శంషాబాద్ మున్సిపాలిటీ తొండుపల్లి లో గురువారం హైడ్రా కమిషనర్ రంగనాథ్ పర్యటించారు. ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.శంషాబాద్ మున్సిపాలిటీ తొండుపల్లి సర్వే నెంబర్ 108 లో కొంతమంది భూమిని అక్రమంగా లేఅవుట్‌గా మార్చి, ప్లాట్లు విక్రయిస్తున్నట్లు సమాచారం అందినట్టు తెలిపారు. అలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.గతంలో కూడా ఆయన శంషాబాద్ మున్సిపాలిటీలో అక్రమ హోర్డింగ్ బోర్డులను తొలగించారు. ప్రభుత్వ స్థలాల్లో నిర్మాణాలు చేపట్టినా, భూములను కబ్జా చేసినా చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సందర్భంగా శంషాబాద్ రెవెన్యూ అధికారి రవీందర్ ప్రభుత్వ భూముల గురించి హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు దత్తు వివరాలను అందజేశారు. శంషాబాద్ పరిధిలోని ప్రభుత్వ భూములను కాపాడేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని కమిషనర్ పేర్కొన్నారు.

# అవుల రాజిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బండారి గంగాధర్.

శివంపేట.ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 27:



మెదక్ జిల్లా. నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి గారి జన్మదినం సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలియజేసిన ప్రముఖ సంఘ సేవకులు బీసీ నాయకులు బండారి గంగాధర్. బిజిఆర్ యువసేన సభ్యులు. అలాగే నూతన సంవత్సర ఉగాది వార్షికోత్సవం పురస్కరించుకొని పిల్లుట్ల గ్రామంలో శ్రీశ్రీశ్రీ బర్మాస్వామి వారి బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరుగుతున్నది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ చిలుముల సువాసిని రెడ్డి,టిపిసిసి అధ్యక్షులు ఆవుల రాజిరెడ్డి,మెదక్ జిల్లా అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్,పాక్స్ చైర్మన్ చింతల వెంకటరామిరెడ్డి,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కొడకంచి సుదర్శన్ గౌడ్, మహిళా సంఘం అధ్యక్షురాలు ముక్తాబాయ్, బర్మా స్వామి వారి బ్రహ్మోత్సవాలకు ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి లక్ష్మీకాంతం రావు,బాసంపల్లి శ్రీనివాస్ గౌడ్,కొడకంచి శ్రీనివాస్ గౌడ్, పిల్లుట్ల నూతన ఆలయ కమిటీ చైర్మన్ పిల్లి శివకుమార్ కోశాధికారి తలారి అశోక్, బిజిఆర్ యువసేన అధ్యక్షులు కుమ్మరి నాగరాజు, పిల్లి మణికంఠ తదితరులు పెద్దలు పాల్గొన్నారు.

# పాలెం సుదర్శన్ గౌడ్ అధ్యక్షతన పీఏసీఎస్ బాదేపల్లి వార్షిక మహాజన సమావేశం


ప్రజా గొంతుక బాదేపల్లి, మార్చి 27, 2025:




బాదేపల్లి ప్రైమరీ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ సొసైటీ (ప్యాస్) వార్షిక మహాజన సభ శ్రీ పాలెం సుదర్శన్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించబడింది.ఈ సందర్భంగా పీఏసీఎస్ చైర్మన్ మాట్లాడుతూ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వసూళ్లు, జమా ఖర్చుల వివరాలను సభ్యులకు వివరించారు. పాత బాకీలను వసూలు చేసి కొత్త సభ్యులకు రుణాలు మంజూరు చేయడం ద్వారా సంఘ అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. పాత బకాయిలు చెల్లించడంతో సహకార సంఘం మరింత అభివృద్ధి చెందుతుందని, అందరూ సహకరించాలని కోరారు.గిడ్డంగి నిర్మాణం %ఆ% రైస్ మిల్ ఏర్పాటు కేంద్ర ప్రభుత్వ నాబార్డ్ నిధుల ద్వారా రూ. 1.47 కోట్లు మంజూరయ్యాయి. ఈ నిధులతో నాగసాల రెవెన్యూ శివారు (సర్వే నం. 83) లో 2500 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గిడ్డంగి నిర్మాణం పూర్తయ్యింది. అయితే, ఈ గిడ్డంగి ఖాళీగా ఉండకుండా ఉపయోగించేందుకు, అనుబంధంగా ఒక కొత్త రైస్ మిల్ ఏర్పాటు చేయాలని తీర్మానించగా, సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు.సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రం స్థాపనబాదేపల్లి సహకార సంఘం నాగసాల రెవెన్యూ శివారు (సర్వే నం. 83) లో ఉన్న 6.00 ఎకరాల భూమిలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తీర్మానించారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా సంఘం అప్పుల కిస్తీలు చెల్లించడానికి ఆర్థిక ప్రయోజనం కలుగుతుందని సభ్యులు అభిప్రాయపడ్డారు. మహాజన సభ్యులు ఏకగ్రీవంగా ఈ ప్రతిపాదనను ఆమోదించారు.కొత్త సభ్యత్వ నమోదుసభ్యుల సూచన మేరకు సంఘంలో కొత్తగా సభ్యత్వం తీసుకోవడానికి తీర్మానం ప్రవేశపెట్టగా, అది ఏకగ్రీవంగా ఆమోదించబడింది.ప్రధాన అతిథులు %ఆ% సభ్యుల హాజరుతో ఈ సమావేశంలో జిల్లా పరిషత్ వైస్ ప్రెసిడెంట్ కోడ్గల్ యాదయ్య, పీఏసీఎస్ మాజీ చైర్మన్లు కాట్రపల్లి లక్ష్మయ్య, పిట్టల మురళి, వైస్ చైర్మన్ బీ. సుధాకర్ రెడ్డి, డైరెక్టర్లు జీవన్, గుండప్ప, గంగాపురం చంద్రయ్య, పీతీరామ్ నాయక్, ఎనుముల రామకృష్ణా రెడ్డి, అల్లాపురం నర్సింహ్మా రెడ్డి, చెర్లపల్లి మాజీ సర్పంచ్ వి. సురేందర్ గౌడ్, సంఘ సీఈఓ యాదగిరి మరియు జడ్చర్ల మండలం వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఎంపి నిధులతో సీసీ రోడ్డు పనులు..

ప్రధాని నరేంద్రమోదీ సారధ్యంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారతో...



గ్రామాల రూపురేకలు మారుతాయి.రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావుకుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య): భారత ప్రధాని నరేంద్రమోదీ సారధ్యంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి సహకారతో మంజూరు అయిన ఎంపీ నిధులతో కుల్కచర్ల మండలం ఘనపురం గ్రామంలో బీజేపీ సెంట్రల్ టెలికాం అడ్వైజరీ కమిటీ మెంబర్ ఘనపురం వెంకటయ్య సమక్షంలో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ముఖ్య అతిథిగా రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు పాల్గొని ప్రారంభించినారు.ఈ కార్యక్రమంలో స్టేట్ కౌన్సిల్ మెంబెర్ కాటన్ పల్లి అంజిలయ్య,బిజెపి మండల పార్టీ అధ్యక్షులు గుడాల వెంకటేష్, పిఎస్పిఎస్ వ్యవస్థాపకులు రాఘవేందర్ గౌడ్, బూత్ అధ్యక్షులు ఆంజనేయులు, ఓబీసీ మోర్చా అధ్యక్షులు చలివేంద్రం మాహేష్,గిరిజన మోర్చా అధ్యక్షులు మహేష్,రాం చంద్రయ్య,ప్రభు,రాములు తదితరులు పాల్గొన్నారు.

# 25 శాతం రిబెట్ తో ప్లాట్ల క్రమబద్ధీకరణకు చివరి మూడు రోజులే అవకాశం

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 27( ప్రజా గొంతుక):



ఎల్ఆర్ఎస్ స్కీం క్రింద ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుల కొరకు ప్రభుత్వం కల్పించిన 25 శాతం రిబేట్ ఈనెల 31 వరకు అవకాశం కల్పించిందని, ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. యం. సంతోష్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎల్ఆర్ఎస్ ప్లాట్ల క్రమబద్ధీకరణకు మరో మూడు రోజుల గడువు మాత్రమె ఉన్నందున జిల్లాలోని అన్ని మున్సిపల్ గ్రామ పంచాయతీలలో ఫీజును చెల్లించి తమ ప్లాట్లను క్రమబద్ధీకరించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, గడువు ముగిసిన తర్వాత 25 శాతం రిబేటు వర్తించదని తెలిపారు. ఈ అవకాశం కొద్ది రోజులే ఉన్నందున దీనిని సద్వినియోగం చేసుకోనాలన్నారు. చెల్లింపులు చేసిన వారికి రెండు లేదా మూడు రోజులలో అనుమతులు మంజూరు చేయబడతాయని తెలియజేశారు.

# వేసవి కాలం మధ్యాహ్నం బయట తిరగకపోవడమే మంచిది

వరంగల్ తూర్పు బిఆర్ఎస్ పార్టీ 41వ డివిజన్ ఇంచార్జ్ తుమ్మరపల్లి రమేష్

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):




అత్యవసరమైతే బయటకు రావాలని,మధ్యాహ్నం 12 నుంచి 3 గంటల వరకు బయట తిరగొద్దని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ హెచ్చరించింది.రానున్న రెండు రోజుల్లో రాష్ట్రంలో 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు పెరగనున్నట్లు వాతావరణ శాఖ సూచించిన నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని తుమ్మరపల్లి రమేష్ అన్నారు.రాష్ట్రంలో పెరుగుతున్న ఉష్ణోగ్రతల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పలు సూచనలు చేశారు.దాహంగా లేకపోయిన తగినంత నీళ్లు తాగాలని,ఇంట్లో తయారు చేసిన లెమన్ వాటర్,మజ్జిగ,పళ్ల రసాలు సేవించాలని,బయటకు వెళ్లేటప్పుడు వాటర్ వెంట తీసుకువెళ్లాలని తెలిపారు.సీజనల్ పళ్లను,కూరగాయలను ముఖ్యంగా నీటి శాతం ఎక్కువగా ఉండే వాటర్ మిలన్,మస్క్ మిలన్,సంత్రాలు,గ్రేప్స్,ఫైనాపిల్,కీరదోస వంటివి ఎక్కువ తీసుకోవాలని పేర్కొన్నారు.బయటకు వెళ్లేటప్పుడు గొడుగు,క్యాప్,టవల్ వంటివి తలకు ఎండ తగలకుండా చుట్టుకోవాలని,అలాగే ఎండ వేడిని తట్టుకునేలా లేత రంగు కాటన్ దుస్తులనే ధరించాలని తెలిపారు.బయటకు వెళ్లేటప్పుడు షూస్,చెప్పులు తప్పకుండా ధరించాలన్నారు.అవసరమైతేనే బయటకు రావాలని,ఇంట్లో ఉన్నప్పుడు పగటి వేళ డోర్లు కిటికీలు తెరిచిఉంచొద్దని,ఎండ లేని టైంలో వెంటిలేషన్ తెరిచిపెట్టుకోవాలని తెలిపారు.ముఖ్యంగా వంటగదిలో వెంటిలేషన్ ధారాళంగా ఉండేలా చూసుకోవాలని పేర్కొంది.బయటకెళ్లే పనులు ఉదయం,సాయంత్రం పూట మాత్రమే పెట్టుకోవాలని సూచించారు.అప్రమత్తంగా ఉండాలి..మధ్యాహ్నం 12 గంటల నుంచి 3 గంటల వరకు బయట రాకూడదని,ఆల్కహాల్,టీ,కాఫీ,సాఫ్ట్ డ్రింక్స్,షుగర్ ఎక్కువ ఉండే పదార్థాలతో పాటు,హై ప్రోటీన్,మసాలా,నూనె పదార్థాలు తినకూడదని తెలిపారు.వాంతులు,చర్మం ఎర్రగా మారడం,తలనొప్పి,గుండె దడ,శ్వాస తీసుకోవడంలో ఇబ్బందులు ఉంటే వెంటనే దగ్గరలోని వైద్యులను సంప్రదించాలని సూచించారు.వాతావరణ సమాచారం కోసం పేపర్,టీవీ,రేడియోలలో ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలుసుకుంటూ ఉండాలని,లేదా ఐఎండీ వెబ్సైట్ ను సంప్రదించాలన్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలు త్వరలో ప్రారంభం

యువజన కాంగ్రెస్ జిల్లా నాయకులు ఉమ్మినేని రమేష్

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



తెలంగాణ ఉప ముఖ్యమంత్రి ఆర్థిక మరియు విద్యుత్ ప్రణాళిక శాఖ మాత్యులు మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల మేరకు మధిర నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు రైతుల కోరిక మేరకు ఏప్రిల్ ఒకటో తారీకు నుండి ప్రతి మండలంలోని ప్రతి గ్రామంలో మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నారని కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా యువజన నాయకులు ఉమ్మినేని రమేష్ ఈ సందర్భంగా తెలియజేశారు.కావున రైతులందరూ ఈ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయనఉప ముఖ్యమంత్రివర్యులు భట్టి విక్రమార్క కి రైతుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు.

# రాజీవ్ యూవ వికాసం పథకాన్ని యువత ఉపయోగించుకోవాలి.

మెదక్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భరత్ గౌడ్.

ప్రజాగొంతుక( మెదక్ ప్రతినిధి మార్చి 27)



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం రూ.6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం పథకం ప్రారంభించింది.రాష్ట్రంలోని అర్హులైన యువకులకు ప్రభుత్వం రూ.4 లక్షల వరకు ఆర్థిక సాయం చేయనుంది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ వర్గాలకు చెందిన యువత ఈ పథకం కోసం దరఖాస్తు చేసుకోవచ్చు. మార్చి 17వ తేదీ నుంచి ఏప్రిల్ 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానించారు. ఈ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 5 లక్షల మంది నిరుద్యోగులు లబ్ధిపొందనున్నారు.చిరు వ్యాపారాలు చేసుకునే వారికి ప్రభుత్వం ప్రత్యేకంగా రూ.50 వేల రుణాన్ని అందిస్తుంది. వీరు ఒక్క రూపాయి కూడా తిరిగి కట్టాల్సిన పని లేదు. అలాంటి వ్యాపారులకు నూరుశాతం రాయితీతో రుణాలను మంజూరు చేయనుంది. అలాగే, రూ.లక్ష లోపు యూనిట్లకు గతంలో 80 శాతం రాయితీ ఉండగా.. ఇప్పుడు దానిని 90 శాతానికి పెంచారు. అంటే, రూ.లక్ష లోపు యూనిట్ కోసం లబ్ధిదారుడు కేవలం రూ.10 వేలు చెల్లిస్తే సరిపోతుంది. రూ.1-2 లక్షల లోపు ఖరీదు చేసే యూనిట్లకు రాయితీని 80 శాతానికి పెంచారు. రూ.2-4 లక్షల యూనిట్లకు రాయితీ 70 శాతంగా నిర్ణయించారు. స్వయం ఉపాధి పథకాల కోసం ఎదురు చూస్తున్న వారికి ఇది నిజంగా శుభవార్తే. ప్రభుత్వం సబ్సిడీ వాటాను పెంచడంతో చాలా మందికి ఆర్థికంగా సహాయం అందుతుంది. ఈ పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయి కావున ప్రతి ఒక్కరు ఇ పథకాన్ని ఉపయోగించుకోవాలి అని అన్నారు.

# నర్సంపేట బార్ అసోసియేషన్ ఎన్నికల

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట



బార్ అసోసియేషన్ నర్సంపేట 2025 – 26 ఎన్నికలు నిర్వహించగా అధ్యక్షుడు: కొడిదేల సంజయ్ కుమార్ (22)ఆర్ లక్ష్మీ నారాయణ (13)ఉప అధ్యక్షుడు: కొంగరీ రాజు(20)నారగోని రమేష్(15)ప్రధాన కార్యదర్శి:మోటురి రవి(24)దొంతి సాంబయ్య(11)మొత్తం బార్ అసోసియేషన్ లో 39 ఓట్లు ఉండగా 35 మంది ఓట్లు వినియోగించుకున్నారు.ఇట్టి ఎన్నికల్లో అధ్యక్షుడు గా కోడిదేల సంజయ్ కుమార్, ఉప అధ్యక్షుడు గా కొంగరి రాజు,ప్రధాన కార్యదర్శి గా మోటురి రవి ఎన్నిక జరిగినట్లు అదికారులు తెలిపారు.2025 – 2026 జనరల్ బాడి:అధ్యక్షుడు:కొడిడేలా సంజయ్ కుమార్ ఉప అధ్యక్షుడు: కొంగరి రాజుప్రధాన కార్యదర్శి:మోటురి రవిసహాయ కార్యదర్శి:కాంసాని అశోక్కోశాధికారి:దాస్యం రంగనాథస్వామిఈసీ మెంబర్స్1.బొడ్డుపెల్లి అజయ్,2.లావుద్య తిరుమాల్ చౌహాన్3.ఎం.ప్రభాకర్4.ఎం.ఎం కృష్ణ గార్లు ఎన్నిక జరిగినట్లు ఎన్నికల అధికారులు కొమ్ము రమేష్ యాదవ్,పుట్టపాక రవి తెలిపారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల తహాశీల్దార్ కార్యాలయంలో...

సీనియర్ సహాయకులుగా బాధ్యతలు చేపట్టిన ఏడుల్ల శ్రీనివాసరావు గారికి స్వాగతం పలికరు.
ప్రజా గొంతుతో ప్రతిని ధి నక్కల శ్రీనివాస రావు.




ఇదే క్రమంలో...గత ఆరు సంవత్సరాలుగా సీనియర్ సహాయకులుగా సేవలు అందించిన కబ్బాకుల రమేష్ గారికి వీడ్కోలు పలుకుతూ సన్మానించిన జాతీయ ఆదివాసి గిరిజన అభ్యుదయ సంఘం నాయకులు భద్రాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి గొగ్గల ఆర్కే దొర పినపాక మండల అధ్యక్షులు కొమరం శ్రీను ప్రధాన కార్యదర్శి కుర్సం సారయ్య సభ్యులు యల్లబోయిన జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు..

# ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ కనుక అందజేసిన...

ఉమ్మడి జిల్లా డైరెక్టర్,ఎమ్మెల్యే శ్రీ బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,
గద్వాల జిల్లా ప్రతినిధిమార్చి 27( ప్రజా గొంతుక):



గద్వాల నియోజకవర్గం గద్వాల మండలం పరిధిలోని గోనుపాడు గ్రామంలో మాజీ సర్పంచ్ మజీద్ ఆధ్వర్యంలో రంజాన్ పండుగ సందర్భంగా పేద ముస్లిం సోదరులకు రంజాన్ కానుక ( తోఫా) ను పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్ హాజరయ్యారు.గోనుపాడు గ్రామానికి చెందిన పేద ముస్లిం సోదరి, సోదరులకు రంజాన్ కానుక తోఫాను ఉమ్మడి జిల్లా డైరెక్టర్, మాజీ సర్పంచ్ మాజీ జిల్లా సర్పంచ్ల సంఘం అధ్యక్షులు చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది.ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ...ముందుగా ప్రజలందరికీ ఎమ్మెల్యే తరఫున మా తరఫున రంజాన్ పండుగ శుభాకాంక్షలు.పవిత్రమైన రంజాన్ మాసంలో ముస్లిం సోదరులు ఎంతో కఠినంగా ఉపవాస దీక్షలను చేసి ఆ అల్లాను ప్రార్థించడం జరుగుతుంది. ఈ సంవత్సరం ఇంత వేసవి కాలంలో కూడా ఈ పవిత్ర మాసంలో ఆచరించే కఠోర ఉపవాసం, దైవ ప్రార్థనలు, సాధారణ జీవన సాధనకు, జీవిత పరమార్థాన్ని గ్రహించేందుకు, వ్యక్తిగతక్రమశిక్షణపెంపొందించేందుకు సహాయపడతాయని అన్నారు. ముస్లిం సోదరుల ఆకాంక్షలు దేవుని దీవెనలతో సాకారం కావాలని ముస్లిం సోదరులు ప్రతి ఒక్కరూ ఉపవాస దీక్షను నిర్వహిస్తూ అల్లా ఆశీస్సులు మీకు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో గ్రామం నాయకులు, కార్యకర్తలు,యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా


## సంజయ్ ప్రధాన కార్యదర్శి మోటురి రవి

ప్రజా గొంతుక న్యూస్ నర్సంపేట

2025 – 2026 జనరల్ బాడి:అధ్యక్షుడు:కొడిదేల సంజయ్ కుమార్ ఉప అధ్యక్షుడు: కొంగరి రాజుప్రధాన కార్యదర్శి:మోటురి రవిసహాయ కార్యదర్శి:కాంసాని అశోక్కోశాధికారి:దాస్యం రంగనాథస్వామిఈసీ మెంబర్స్ బొడ్డుపెల్లి అజయ్,లావుద్య తిరుమాల్ చౌహాన్ఎం.ప్రభాకర్ ఎం.ఎం కృష్ణ ఎన్నిక జరిగినట్లు ఎన్నికల అధికారులు కొమ్ము రమేష్ యాదవ్,పుట్టపాక రవి తెలిపారు.



ప్రధాన కార్యదర్శి మోటురి రవి



అధ్యక్షుడు కోడిదేల సంజయ్ కుమార్

# అవుల రాజిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నవీన్ గుప్తా.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 27:



మెదక్ జిల్లా. నర్సాపూర్ నియోజకవర్గంలో శివంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రముఖ సంఘ సేవకులు, ప్రముఖ వ్యాపారవేత్త, పిఎన్జి యువసేన అధినేత, యంగ్ అండ్ డైనమిక్ యువ నాయకుడు, పులిమామిడి నవీన్ గుప్తా, నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి అవుల రాజిరెడ్డి జన్మదినం సందర్భంగా గుమ్మడిదల, నర్సాపూర్, చిన్న గొట్టిముక్కుల, శివంపేట్, దొంతి,తూప్రాన్ పలు గ్రామాలలో అవుల రాజిరెడ్డి జన్మదినం శు భాకాంక్షలు తెలుపుతూ భారీ ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడం జరిగింది. అదేవిధంగా శివంపేట మండల కేంద్రం నుండి దాదాపు 400 బైకులతో నవీన్ గుప్తా ఆధ్వర్యంలో నర్సాపూర్ లోని సాయి కృష్ణ ఫంక్షన్ హాల్ వరకు భారీ ర్యాలీని, డిజె, సౌండ్ లతో భారీ ప్రజానికంతో ర్యాలీని నిర్వహించారు. నవీన్ గుప్తా ఆవుల రాజిరెడ్డి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినప్పటి నుండి పార్టీకి విధేయుడిగా, పనిచేస్తూ మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తనదైన శైలిలో కృషి చేయడం జరిగింది. చిన్న పెద్ద అని తేడా లేకుండా అందర్నీ కలుపుకొని పోయే గుణం కలవాడు నవీన్ గుప్త. త్వరలో రోజుల్లో జరిగే స్థానిక సంస్థలు ఎన్నికల్లో కూడా మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపు పై తనవంతుగా కృషి చేస్తానని నవీన్ గుప్తా పత్రిక ప్రకటనలో తెలిపారు. పదవి ఉన్నా లేకున్నా శివంపేట మండల ప్రజానీకానికి సేవ చేయడమే తన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో వారాల గణేష్, బీచ్కుంది అంజయ్య,వజ్జ శ్రీను,బిజిలిపూర్ సత్తయ్య, ఈ సారపు శ్రీనివాస్ గౌడ్, వంజరి గౌరీ శంకర్, దావూద్ పిఎన్జీ యువసేన సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యశాఖ మంత్రితో భేటీ కానున్న ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు

ప్రజా గొంతుక/వరంగల్/ప్రతినిధి(గ్యాదే నవీన్):

శుక్రవారం హైదరాబాద్లో బంజారా హిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ భేటి కానున్నట్టు జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్(ఏఐటియుసి అనుబంధం)రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.హైదరాబాద్ మినిస్టర్ క్వార్టర్స్ లో మంత్రి దామోదర్ రాజనర్సింహ క్వార్టర్స్ దగ్గరికి ప్రతి ఒక్కరూ ఉదయం 9 గంటలకు చేరుకోవాలన్నారు.జాతీయ ఆరోగ్య మిషన్ ఉద్యోగులందరు ప్రతి జిల్లా నుంచి ఇద్దరు చొప్పున రాగలరని ఆయన ఉద్యోగులకు పిలుపునిచ్చారు.కావున ఉద్యోగులు బారీగా తరలివచ్చి బేటిని విజయవంతం చేసి తమ సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

ఇవ్వనున్న వినతి పత్రం

విషయం: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న 17541 మంది వివిద సమస్యలు పరిష్కారం,510 జి.ఓ.లో నష్టం జరిగిన 4000 వేల ఉద్యోగులకు న్యాయం చేయాలని తమరితో విన్నవించుకుంటున్నాము. ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల డిమాండ్లు :

1 .ఎన్హెచ్ఎం ఆల్ క్యాడర్స్ ఉద్యోగులకు క్యాడర్ ఫిక్సేషన్ చేసి రేగ్యులర్ ఉద్యోగుల యొక్క బేసిక్ పే వేతనాలు చెల్లించగలరు.

2. ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డ్, హెల్త్ ఇన్సూరెన్స్ ఉద్యోగులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేయాలి.

3. 2018 నుండి ప్రసుత్తం 2025 వరకు అల్ ఎన్ హెచ్ ఎం క్యాడర్ ఉద్యోగులందరికి 510 జి.ఓ. లో నష్టం జరిగిన వారికి కొత్త జి.ఓ. విడుదల చేసి వేతనాల వేంటనే పెంపు చేసి జి.ఓ. విడుదల చేయాలని కోరుచున్నాము.

4. గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం 2018 లో పి.ఆర్.సి. విడుదల చేసారు. దానికి సంబంధించిన ఏరియర్స్ 7 నెలల పెండింగ్ బకాయిలు తక్షణమే చెల్లించాలి.

5. బస్తీ దవాఖానలో 2018/2019 సంవత్సరాలలో కాంట్రాక్ట్ విదానంలో నియమకమైన సపోర్టింగ్ స్టాఫ్ను ఏజన్సీలకు అప్పజెప్పడాన్ని నిలుపుదల చేయాలి తిరిగి ఇట్టి సపోర్టింగ్ స్టాఫ్ కాంట్రాక్ట్ విదానంలో కోనసాగించాలి.

6. రోజు వారి కూలి కంటే తక్కువ జీతంతో పనిచేస్తున్న ఉద్యోగులందరికి వారి క్యాడర్స్కి తగ్గట్టుగా పెరిగిన ఖర్చులను దృష్టిలో ఉంచుకోని మానవతా దృక్పదంతో వేతన సవరణ చేయగలరు.

7. ఎం ఎల్ హెచ్ పి పేరును ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మెడికల్ ఆఫీసర్గా మార్పు చేయగలరు.


8. ఎన్ హెచ్ ఎం మహిళ ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలి.

9. ఎన్ హెచ్ ఎం ఉద్యోగి వీది నిర్వహణలో మరణిస్తే వారి ఇంట్లో ఒకరికి 6 నెలల లోపు కారుణ్య నియమకం చేయాలి.

10. ఎన్ హెచ్ ఎం పథకంలో సంవత్సరానికి 35 సాధారణ సెలవులు ఉద్యోగులందరికి మంజూరు చేయాలి.

11. హర్యాణా,ఓడిషా,జార?ండ్,హిమాచల్ ప్రదేశ్,మధ్యప్రదేశ్,మణిపూర్ మరియు మహారాష్ట్ర ఆయా రాష్ట్రాలలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరిని రేగ్యులరైజెషన్ చేశారు. కావున తెలంగాణ రాష్ట్రంలో కూడ ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరిని రేగ్యులరైజెషన్ చేయాలని కోరుచున్నాము. అప్పటి వరకు ఉద్యోగులకు 100 గ్రాస్ సాలరీ మంజూరు చేయాలని కోరుచున్నాము.పైన పేర్కోన్న అన్ని క్యాడర్లతో ఎన్ హెచ్ ఎం స్కీంలో అతి తక్కువ జీతంతో పని చేస్తున్నారు. వీరందరికి రాష్ట్ర ప్రభుత్వం పి.ఆర్.సి. ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్ ం డి.ఎ. ం హెచ్.ఆర్.ఎ. చెల్లించాలని ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సర్వీసులను క్రమబద్ధీకరించాలని తమని కోరుచున్నాము.





NHM CONTRACT & OUTSOURCING EMPLOYEES UNION
TELANGANA STATE COUNCIL Regd. No. H-52, Affiliated to AITUC
# 3-5-912, 4th Floor, S.N. Reddy Bhavan, Himayatnagar, Hyderabad - 500 029. (T.G.)

| President : | Workinng President : | General Secretary : | State Vice President : |
| --- | --- | --- | --- |
| M. NARSIMHA M.A. .LLB. | S.BALASUBRAMANYAM | R. RAJESH KHANNA | L. SURESH NAIK |
| Cell: 90599 64966 | Cell: 9885868497 | Cell: 9676169919 | Cell: 9393922992 |

శ్రీయుత గౌరవనీయులైన రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటంబ సంక్షేమ,
సైన్స్ & టెక్నాలజీ శాఖా మంత్రివర్యులు
శ్రీ దామోదర రాజనరసింహ గారు, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.

Date : ..........................

ఆర్యా !

విషయం : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న 17541 మంది వివిద సమస్యలు పరిష్కారం, 510 జి.ఓ.లో నష్టం జరిగిన 4000 వేల ఉద్యోగులకు న్యాయం చేయాలని తమరితో విన్నవించుకుంటున్నాము.

NHM ఉద్యోగుల డిమాండ్లు :

1. NHM ఆల్ క్యాడర్స్ ఉద్యోగులకు క్యాడర్ ఫిక్సేషన్ చేసి రేగ్యులర్ ఉద్యోగుల యొక్క బేసిక్ పే వేతనాలు చెల్లించగలరు.
2. ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డ్, హెల్త్ ఇన్సూరేన్స్ ఉద్యోగులకు మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం మంజూరు చేయాలి.
3. 2018 నుండి ప్రసుత్తం 2025 వరకు అల్ NHM క్యాడర్ ఉద్యోగులందరికి 510 జి.ఓ. లో నష్టం జరిగిన వారికి కొత్త జి.ఓ. విడుదల చేసి వేతనాల వేంటనే పెంపు చేసి జి.ఓ. విడుదల చేయాలని కోరుచున్నాము.
4. గత బి.ఆర్.ఎస్. ప్రభుత్వం 2018 లో పి.ఆర్.సి. విడుదల చేసారు. దానికి సంబంధించిన ఏరియర్స్ 7 నెలల పెండింగ్ బకాయిలు తక్షణమే చెల్లించాలి.
5. బస్తీ దవాఖానలో 2018/2019 సంవత్సరాలలో కాంట్రాక్ట్ విదానంలో నియమకమైన సపోర్టింగ్ స్టాఫ్ను ఏజన్సీలకు అప్పజేప్పడాన్ని నిలుపుదల చేయాలి తిరిగి ఇట్టి సపోర్టింగ్ స్టాఫ్ను కాంట్రాక్ట్ విదానంలో కోనసాగించాలి.
6. రోజు వారి కూలి కంటే తక్కువ జీతంతో పనిచేస్తున్న ఉద్యోగులందరికి వారి క్యాడర్స్కి తగ్గట్టుగా పెరిగిన ఖర్చులను దృష్టిలో ఉంచుకోని మానవతా దృక్పదంతో వేతన సవరణ చేయగలరు.
7. MLHP పేరును ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ మెడికల్ ఆఫీసర్గా మార్పు చేయగలరు.
8. NHM మహిళ ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల ప్రసూతి సెలవులు మంజూరు చేయాలి.
9. NHM ఉద్యోగి వీది నిర్వహణలో మరణిస్తే వారి ఇంట్లో ఒకరికి 6 నెలల లోపు కారుణ్య నియమకం చేయాలి.
10. NHM పథకంలో సంవత్సరానికి 35 సాధారణ సెలవులు ఉద్యోగులందరికి మంజూరు చేయాలి.
11. హర్యాణా, ఒడిషా, జార్ఖండ్, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, మణిపూర్ మరియు మహారాష్ట్ర ఆయా రాష్ట్రాలలో NHM ఉద్యోగులందరిని రేగ్యులరైజెషన్ చేశారు. కావున తెలంగాణ రాష్ట్రంలో కూడ NHM ఉద్యోగులందరిని రేగ్యులరైజెషన్ చేయాలని కోరుచున్నాము. అప్పటి వరకు ఉద్యోగులకు 100 గ్రాస్ సాలరీ మంజూరు చేయాలని కోరుచున్నాము.

పైన పేర్కోన్న అన్ని క్యాడర్లతో NHM స్కీంలో అతి తక్కువ జీతంతో పని చేస్తున్నారు. వీరందరికి రాష్ట్ర ప్రభుత్వం పి.ఆర్.సి. ప్రకారం ప్రభుత్వ ఉద్యోగుల బేసిక్ + డి.ఎ. + హెచ్.ఆర్.ఎ. చెల్లించాలని NHM ఉద్యోగుల సర్వీసులను క్రమబద్దీకరించాలని తమని కోరుచున్నాము.

| | | | |
| --- | --- | --- | --- |
| యం. నర్సింహ | యస్. బాలసుబ్రమణ్యం | రామ రాజేష్ ఖన్నా | ఎల్. సురేష్ నాయక్ |
| అధ్యక్షులు | రాష్ట్ర ఉపాధ్యక్షులు | రాష్ట్ర ప్రధాన కార్యదర్శి | రాష్ట్ర ఉపాధ్యక్షులు |

# పాఠశాల విద్యార్థులకు పట్టుచీరల తయారీపై అవగాహన.

గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 27 (ప్రజా గొంతుక):



యాత్రలో భాగంగా రాజోలి మండల పరిధిలోని మాన్ దొడ్డి గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్న 6, 7 ,8, తరగతి విద్యార్థులకు గురువారం పట్టు చీరలు తయారీ పై అవగాహన నిమిత్తం ,మండల కేంద్రమైన రాజోలిలో ఉండే గతి ట్రాన్స్పోర్ట్ పిడి అగర్వాల్ వారు నిర్మించిన షెడ్డు కు రావడం జరిగింది.ఈ షెడ్డులో గద్వాల పట్టు చీరలు తయారు చేసే... చేనేత కళాకారుల దగ్గరికి విద్యార్థులు రావడం జరిగింది. ఈ వర్క్ షెడ్ ఇంచార్జి ఎండి నిషాక్ దగ్గరుండి విద్యార్థులకు గద్వాల పట్టు చీరలు తయారీ విధానం పై... క్షుణ్ణంగా విద్యార్థులకు అర్థమయ్యే విధంగా వివరించడం జరిగింది. డిజైన్ చీరలు తయారు చేసే విధానం గూర్చి విద్యార్థులకు, ఉపాధ్యాయులకు అవగాహన కలిగించడం జరిగింది.చేనేత కళాకారులకు ఉపాధి కల్పిస్తూ వారికి సహాయ సహకారాలు అందజేసిన దాతలకు మొదటిగా విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగాపాల్గొన్న ....మండల విద్యాధికారి భగీరథ రెడ్డి,మాన్ దొడ్డి గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు చేనేత కార్మికులు పాల్గొన్నారు.

# అగ్నిగుండం ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలి

శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానం ఉగాది ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం రాత్రికి అగ్నిగుండం.ముఖ్య అతిథులుగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి.దేవాలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డికుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):



వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండలం బండవెల్కిచర్ల శ్రీ పాంబండ రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో ఉగాది ఉత్సవాలను పురస్కరించుకొని శుక్రవారం రాత్రికి అగ్నిగుండం కార్యక్రమం ఉంటుందని దేవాలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శుక్రవారం రాత్రికి అగ్నిగుండం కార్యక్రమం అంగరంగ వైభవంగా దేవాలయ కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి విచ్చేస్తున్నారు. కావున స్వామి వారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేసి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ చైర్మన్ కోట్ల మహిపాల్ రెడ్డి తెలిపారు.

# కాసులు కురిపిస్తున్న బెల్టు బెల్ట్ షాపులు

ప్రజా గొంతుక న్యూస్ మార్చి 27/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా




( కొత్తగూడెం) అక్రమ బెల్టు షాపుల నిర్వహణ అధికారుల నిర్లక్ష్యంపై ప్రజల ఆగ్రహం ఉమ్మడి కం జిల్లాలో సుమారు 210 మద్యం దుకాణాలు 56 బార్లు 3 క్లబ్లు నిర్వహిస్తున్నారు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 88 మద్యం దుకాణాలలో ఉన్నాయని జిల్లాలో 23 మండలాలు 459 గ్రామపంచాయతీలు ఉన్నాయి ఒక్కొక్క పంచాయతీలో ఎన్ని అక్రమ బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారో? గ్రామానికి సుమారు రెండు నుంచి 6 అక్రమ బెల్ట్ షాపులు నడిపిస్తున్నారు వీటికి అడ్డు అదుపు లేదు రాత్రి పగలు లేదు, దేవాలయాలు, మసీదులు, చర్చిలు అని లేవు ఎక్కడబడితే అక్కడ దర్శనమిస్తున్నాయి. వీటి వలన యువకులు మత్తుకు బానిసై తల్లిదండ్రులకు భారమై సమాజానికి ప్రమాదం కరంగా మారుతున్నారు. మహిళలు పిల్లలు బెల్ట్ షాపుల వలన భయాందోళన గురి అవుతున్నారు. ఇక అక్రమ బెల్టు షాపుల నిర్వహణపై ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల ఎందుకు బెల్టు షాపులపై నిర్లక్ష్యం వహిస్తున్నారు అర్థం కావడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు గుడుంబా స్థావరాలపై నిత్యం రైడింగ్ చేసే ఎక్సైజ్ అధికారులు మద్యం దుకాణాలపై చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు? రాత్రి పగలు అని తేడా లేకుండా ప్రభుత్వ అనుమతులు లేకుండా వైన్ షాపుల నుంచి మద్యాన్ని తెచ్చి ఎక్కువ ధరకు అమ్ముతూ ప్రజల జేబులు కొల్లగొడుతున్న అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారు ఇకనైనా అధికారులు నిద్ర మేల్కొని బెల్ట్ షాపుల దందాను అరికట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు. అక్రమ బెల్ట్ షాపుల నిర్వహణపై చరవాణి ద్వారా సామాజిక తెలంగాణ ప్రతినిధి ఎక్సైజ్ శాఖ సిఐని వివరణ కోరగా బెల్ట్ షాపుల విషయమై మాకు ఎటువంటి కంప్లైంట్ రాలేదని వాటికి ఎటువంటి అనుమతులు లేవని వాటికి మేము పర్మిషన్ ఇవ్వలేదని తెలియజేశారు .

# మీరు ఇంటి మీదకు వచ్చి అడిగే హక్కు ఉందా?

మందా సైదులు సిపిఎం మధిర మండల కార్యదర్శి
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర మండలంలోని పలు గ్రామాలలో మైక్రో ఫైనాన్స్ సంస్థలు వాయిదాలు చెల్లించమని ఇంటి మీదకు పదేపదే వెళ్లి నలుగురు ఐదుగురు కలిసి ఒత్తిడి చేసే హక్కు ఉందా అని ప్రశ్నించారు? స్థానిక ఎంప్లాయిస్ కాలనీ నందు కొంగల జ్యోతి అను గృహిణి మధిర పట్టణంలోని ఐరిష్ ఫైనాన్స్ బ్యాంక్ నుండి గత 17 నెలల క్రితం లోన్ తీసుకున్నారు. ఇప్పటివరకు 15 వాయిదాలు చెల్లించారు. 16వ వాయిదా చెల్లించటానికి కొద్ది రోజులు టైం అడిగారు. ఒప్పుకొని ఐరెడ్ బ్యాంక్ సిబ్బంది వారి ఇంటి మీదకు వెళ్లి డబ్బులు వెంటనే చెల్లించాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నారు. పదేపదే ఫోన్ కాల్స్ చేసి ఇబ్బంది పెడుతున్నారు ఆమె కొడుకు అయిన కొంగల దీపక్ ను మీరు చనిపోయిన పర్వాలేదు మా డబ్బులు కట్టండి అంటూ ఇబ్బంది పెడుతున్నారని, ఇంటి మీదకు వచ్చి పరువు తీస్తున్నారని సమస్య తెలుసుకొనేందుకు వెళ్లిన సిపిఎం పార్టీ బృందం ముందు తమ కష్టాన్ని తెలియజేశారు.ఈ సందర్భంగా ఐ రీప్ ప్రైవేట్ ఫైనాన్స్ యాజమాన్యంతో చర్చల సందర్భంగా కొంగల జ్యోతి కుటుంబం ఒక్క నెల మాత్రమే వాయిదా చెల్లింపుకు రెండు రోజుల సమయం అడిగిందని. తమకు టార్గెట్ సకాలంలో పూర్తి కావాలని ఇంటి వద్దకు వచ్చి అడుగుతున్నామని సదరు ఫైనాన్స్ సిబ్బంది తెలియజేశారు. ఈ సందర్భంగా మందా సైదులు మాట్లాడుతూ ఫైనాన్స్ కంపెనీలకు వినియోగదారుల ఇంటి మీదకు వెళ్లే హక్కు లేదని, పదేపదే ఫోన్ చేసి వాయిదాలు చెల్లించాలని ఒత్తిడి చేసే హక్కు లేద అప్పు ఉన్న విషయం బహిరంగంగా వారి గౌరవ మర్యాదలకు భంగం కలిగించడం అవుతుందని అన్నారు.వినియోగదారులు సకాలంలో వాయిదాలు చెల్లించకపోతే వారికి కంపెనీలు అపరాధ రుసుములు వసూలు చేస్తున్నాయని వాయిదాలు చెల్లించడంలో జాప్యం జరిగితే దానికి ఆర్థికంగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు ఆ మేరకు సంస్థలకు లాభం జరుగుతుంది. అయినప్పటికీ ఫైనాన్స్ కంపెనీల వేధింపులుపెరుగుతున్నాయి.తట్టుకోలేని వినియోగదారులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఆత్మహత్యలకు ప్రయత్నిస్తున్నారు. ఇలాంటి వేధింపులు వెంటనే ఆపివేయాలని డిమాండ్ చేశారు. తమకు రావాల్సిన అమౌంట్ ని చట్ట ప్రకారం వసూలు చేసుకునే హక్కు కలిగి ఉన్న కంపెనీలు చట్టాన్ని ధిక్కరించడం సరైనది కాదని అన్నారు. ఈ వేధింపులపై పోలీస్ శాఖ జోక్యం చేసుకొని హరికట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ పట్టణ నాయకులు తేలపోలు రాధాకృష్ణ మండల నాయకులు వడ్రానపు మధు మరియు ఇతరులు పాల్గొన్నారు.



# మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని వినతి.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

కాలనీలో మురుగునీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక స్వప్న కాలనీ వాసులు సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ మహ్మద్ నియాజ్ కు వినతిపత్రం అందించారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ పరిధిలోని స్వప్న కాలనీలో పలు చోట్ల మురుగునీరు నిల్వ ఉండి దుర్గంధం వెదజల్లుతున్నాయని తద్వారా దోమలు, ఈగలు వ్యాప్తి చెందుతూ కాలనీలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. మురుగునీరు నిల్వ ఉన్న చోట శాశ్వత డ్రైనేజీ నిర్మాణం చేపట్టి నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన కమిషనర్ కాలనీ వాసులతో మాట్లాడుతూ తక్షణమే కాలనీలో నీరు నిల్వ లేకుండా చర్యలు చేపడతామని ఎలాంటి చెత్త చెదారం డ్రైనేజీలో వేయకుండా చూడాలని త్వరలోనే శాశ్వత డ్రైనేజ్ నిర్మాణం చేపట్టి పరిష్కారం చూపిస్తామన్నారు.

# దేశంలో క్రైస్తవులకు రక్షణ కరువు

పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలి జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బ్రదర్ మీసాల గోవర్ధన్ ప్రజా గొంతుక న్యూస్,(మార్చి27) సూర్యాపేట:




దేశంలో క్రైస్తవులు రక్షణ లేకుండా పోయిందని పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతి పై విచారణ జరిపించాలని జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బ్రదర్ మీసాల గోవర్ధన్ అన్నారు. సూర్యాపేట స్థానిక కొత్త బస్టాండ్ బాబు జగ్జీవన్ రావు విగ్రహం వద్ద సూర్యాపేట జిల్లా పాస్టర్స్ ఫెలోషిప్ కోశాధికారి సామ్యూల్ కిరణ్ ఆధ్వర్యంలో గురువారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో క్రైస్తవ మత పెద్దలు పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం పై పలు అనుమానాలు ఉన్నాయని, ప్రభుత్వాలు కాలయాపన చేస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. తెలుగు రాష్ట్రాల్లో మైనార్టీల పై దాడులు, పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నాయని తెలిపారు. పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణాన్ని ఏపీలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రవీణ్ ఒంటి మీద ఎక్కడ రోడ్డు ప్రమాదం గాయాలు కాకుండా ఎవరో హింసించిన విధంగా గాయాలు ఉన్నాయని కావాలనే అక్కడి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని దుయ్యబట్టారు. ఉదయం ఘటన జరిగితే రాత్రి 8.30 వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదని చెప్పారు. అక్కడి ఎన్డీఏ కూటమి ఎవరీ సంతోషం కోసం క్రైస్తవుల హత్యలను ప్రోత్సాహిస్తున్నారని తెలిపారు. నిష్పాక్షపాతంగా రాజకీయ ఒత్తిడి లేకుండా విచాణ జరగాలని లేదంటే ఏదైనా సిబిఐ వంటి దర్యాప్తు సంస్థకు ఈ కేసును అప్పగించాలని డిమాండ్ చేశారు కార్యక్రమంలో క్రైస్తవ మైనారిటీ నాయకులు పి, పూర్ణ శశి కాంత్ జిల్లా కోశాధికారి పూజర్ల సామెల్ కిరణ్, జిల్లా సలహాదారు ధరావత్ లాజర్ నాయక్, కోశాధికారి జె వై.వి రమేష్ బాబు, నియోజకవర్గ సలహాదారి జై అనిల్ కుమార్, ఉపాధ్యక్షులు జలగం పీటర్ బాబు, కోశాధికారి పేరాల రాజరత్నం, సూర్యాపేట రూరల్ అధ్యక్షులు జి, సొలోమోను రాజు, ఆత్మకూరు అధ్యక్షులు కోట సామ్సన్, చివ్వెంల అధ్యక్షులు పెరిక దాస్, పెన్ పహాడ్ అధ్యక్షులు గంటే పంగు ఇమాన్యుల్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కోదూరు ఎజ్రా, నియోజకవర్గ సహాయ కార్యదర్శి నిమ్మన గోటి జీవరత్నం ఏలియా, మీడియా కన్వీనర్ మచ్చ ఏసు పాదం, నత్తనేలు జాన్ పాల్, జి, రవి నాయక్, ప్రధాన కర్నే మని దాస్, కార్యదర్శి కలకొండ పౌలు, మచ్చ రాబర్ట్ జాక్సన్, భాను ప్రసాద్, రామకృష్ణ, పల్లేటి హరీష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు




# సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో ఎమ్మార్వో ఎంపీడీవో కార్యాలయాల వద్ద ధర్నా

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

కొత్తవారికి ఆసరా పెన్షన్లు రేషన్ కార్డులను మంజూరు చేయాలని బోదకాల వ్యాధి బాధితులను దివ్యాం గులుగా గుర్తించి నెలకు పదివేల రూపాయలు పించను ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఆధ్వర్యంలో కొణిజర్ల మండల ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించి ప్రతినిధి బృందం వినతి పత్రాలను ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పార్టీ రాష్ట్ర నాయకులు సి వై పుల్లయ్య మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల భాగంగా ఆసరా పెన్షన్లు కొత్తవారికి వెంటనే మంజూరు చేయాలని, బోధకాలు వ్యాధి బాధితులను వికలాంగులుగా గుర్తించి వారికి నెలకు పదివేల రూపాయలు పెన్షన్ను ఇవ్వాలని అన్నారు. బోదకాలు వ్యాధిగ్రస్తులు నరహయాతనను అనుభవిస్తూ, జబ్బు తీవ్రమై చనిపోతున్నారని ఆయన తెలిపారు. కనీసం మందులకు కూడా చేతులో డబ్బులు లేని పరిస్థితిని ఎదుర్కొంటున్నారని అన్నారు. ఖమ్మం జిల్లాలో అన్ని మండలాలలో మరియు తిరలాయపాలెం మండలంలో బోదకాలు వ్యాధిగ్రస్తులు ఎక్కువగా ఉన్నారని ఆయన తెలిపారు. కొత్త రేషన్ కార్డులను వెంటనే ఇవ్వాలనిడిమాండ్ చేశారు. కొత్త రేషన్ కార్డులు టిఆర్ఎస్ ప్రభుత్వంలో అర్హులుగా గుర్తించి లబ్ధిదారులకు ఇవ్వకుండా నిలుపుదల చేశారని ఆయన అన్నారు. ఏ ప్రభుత్వ పథకంలో లబ్ధి పొందాలన్నా రేషన్ కార్డు అవసరం ఉన్నదని కాంగ్రెస్ అధికారానికి వచ్చిన తర్వాత ప్రజాపాలనలో దరఖాస్తులు పెట్టుకున్న వారికి రేషన్ కార్డులు మంజూరు చేస్తామని చెప్పి ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటున్నారు తప్ప నేటికీ ఇవ్వలేదని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ నాయకులు పాశం అప్పారావు మండల కార్యదర్శి తడక మల్ల సీతారాములు, తదితరులు పాల్గొన్నారు.

# యూనివర్సిటీ టాపర్ కు పది వేల చెక్ అందజేసిన మహర్షి డిగ్రీ కళాశాల యాజమాన్యం

ఎంజీయూ మూడో సెమిస్టర్ ఫలితాల్లో 10కి 10 జిపిఏ సాధించిన యాకమ్మ విద్యార్థుల ప్రతిభకు మరింత ప్రోత్సాహం అందిస్తాం మహర్షి డిగ్రీ కళాశాల యాజమాన్యం ప్రజా గొంతుక న్యూస్,(మార్చి27) సూర్యాపేట




ఉత్తమ ప్రతిభను కనబరిచే విద్యార్థులను మరింతగా ప్రోత్సహిస్తామని మహర్షి డిగ్రీ కళశాల ప్రిన్సిపాల్ పల్లె నగేష్, కరస్పాండెంట్ నారాయణ ప్రవీణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ రమాదేవి తెలిపారు.గురువారం జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో గల మహర్షి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఇటీవల వెలువడిన మహాత్మా గాంధీ యూనివర్సిటీ మూడవ సెమిస్టర్ ఫలితాల్లో 10కి 10 జిపిఏ సాధించి యూనివర్సిటీ టాపర్ గా నిలిచిన కళాశాల విద్యార్థిని యాకమ్మకు రూ.10వేల చెక్కును అందించి ఘనంగా సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ ఏ సెమిస్టర్ లో నైనా 10కి 10 జీపీఏ సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్, రూ.10వేలు అందజేస్తామని ప్రకటించినట్లు తెలిపారు.గతంలో తాము ప్రకటించిన విధంగానే 10కి 10 జీపీఏ సాధించిన యాకమ్మకు పదివేల రూపాయల చెక్కును అందజేసినట్లు తెలిపారు. చదువులో ప్రతిభను కనబరిచే విద్యార్థులకు తాము అండగా ఉంటూ మరింతగా ప్రోత్సహిస్తామని తెలిపారు. యూనివర్సిటీ స్థాయిలో తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఊషన్నపల్లిలో పిల్లలకు ప్లేట్ల వితరణ'.

ప్రజా గొంతుక న్యూస్/ కాల్వశ్రీరాంపూర్




కాల్వశ్రీరాంపూర్ మండలం ఊషన్నపల్లి ఇంగ్లీష్ మీడియం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల (పిల్లల స్వయం అభ్యసన కేంద్రం) లో గురువారం పాఠశాల పిల్లలకు శ్రీలక్ష్మి ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ షాపు యజమాని ముస్కె కుమారస్వామి 50 ప్లేట్లను ఏఓ నాగార్జునతో కలిసి పంపిణీ చేశారు. పిల్లలు మధ్యాహ్న భోజనం చేయడానికి ప్లేట్లు అవసరమని, ప్రధానోపాధ్యాయుడు ఈర్ల సమ్మయ్య వారి దృష్టికి తీసుకెళ్లడంతో వెంటనే స్పందించినవారు పిల్లలకు ప్లేట్లు అందజేశారు. ఇంతకుముందు కుమారస్వామి పాఠశాల పిల్లలకు పరీక్ష అట్టలను అందజేసిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం కుమారస్వామి, ఏఓ నాగార్జునలను అభినందించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఈర్లసమ్మయ్య మాట్లాడుతూ ఎఫ్ఎల్ఎన్ ద్వారా కనీస అభ్యసన సామర్థ్యాలను పెంపొందించడమే కాకుండా మెరికల్లాంటి పిల్లల్ని తయారు చేస్తున్నామన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలందరినీ ఊషన్నపల్లి పాఠశాలలోనే చేర్పించాలని ఈర్ల సమ్మయ్య కోరారు. కార్యక్రమంలో ఏఓ నాగార్జున, హెచ్ఎం ఈర్ల సమ్మయ్య,,దాత ముస్కె కుమారస్వామి, ఉపాధ్యాయులు అమృత, సురేష్ కుమార్, శ్రీవాణి, తల్లిదండ్రులు, పిల్లలు, పలువురు పాల్గొన్నారు.

# సింగరేణి చరిత్రలోనే నూతన అధ్యాయం

నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని అధిగమించిన జే.వి.ఆర్. ఓసి -2 ప్రాజెక్ట్
ప్రజా గొంతుక న్యూస్ మార్చి 27/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియాలోని జే.వి.ఆర్. ఓసి -2 ప్రాజెక్ట్ కు ఈ ఆర్థిక సంవత్సరానికి నిర్దేశించిన 112 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యాన్ని ఇంకా 05 రోజులు మిగిలి ఉండగానే 2025 మార్చి నెల 26 బుధవారం నాటికి లక్ష్యాన్ని సాధించడం జరిగింది.ఈ సందర్భంగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు మాట్లాడుతూ గత మూడు ఆర్థిక సంవత్సరాలలో వరుసగా జే.వి.ఆర్. ఓసి -2 ప్రాజెక్ట్ కు నిర్దేశిస్తున్న బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను అనగా 2022-23 ఆర్థిక సంవత్సరంలో 100 లక్షల టన్నులు, 2023-24 ఆర్థిక సంవత్సరంలో 110.68 లక్షల టన్నులు మరియు 2024-25 ఆర్థిక సంవత్సరంలో నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యం 112 లక్షల టన్నులను సాధించి తనకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను తానే అధిగమిస్తూ సరికొత్త రికార్డులను నెలకొల్పుతూ రికార్డ్ స్థాయిలో రక్షణతో ఉత్పత్తి లక్ష్యాలను పూర్తి చేస్తుందన్నారు.ఈ నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని సాధించుటలో సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎన్.బలరాం ఐఆర్ఎస్ దిశ నిర్దేశాలతో మరియు డైరెక్టర్ (ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్) కొప్పుల వెంకటేశ్వర్లు సలహా, సూచనలతో లక్ష్యాలను సాధించడం జరిగిందన్నారు.ఈ లక్ష్యసాధనలో భాగస్తులు అయినటువంటి జే.వి.ఆర్. ఓసి -2 ప్రాజెక్ట్ ఉద్యోగులకు, అధికారులకు మరియు యూనియన్ ప్రతినిధులందరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేయడం జరిగింది. ఇదే స్ఫూర్తితో రానున్న ఆర్థిక సంవత్సరాలల్లో కూడా నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో సాదించి కంపెనీ పురోగాభివృదికి కృషిచేయాలని జిఎం తెలియజేశారు.




# పనిలో అలసట లేని పెద్ద ఆయన.!!

తన వృత్తిని నమ్ముకున్నాడు,గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 27 (ప్రజా గొంతుక):



గద్వాల జిల్లా కేంద్రంలోలోని గాంధీ చౌక్ డ్యామ్ రోడ్ కాలనీలో మహమ్మద్ అబ్దుల్ బషీర్ అనేఒక ఆయన నివసిస్తున్నాడు. ఆ పెద్దాయనకు కు 72 సంవత్సరాల వయసులో కూడా తనదైన శైలిలో తన వృత్తిని నమ్ముకుని ఇప్పటికీ ఎలక్ట్రిషన్ రిపేర్ ఫ్యాన్లు, కూలర్లు, ఐరన్ బాక్స్, మిక్సీలు, పాత కార్ వేయి, వంటివి రిపేర్లు 2008 నుండి ఇప్పటి వరకు చేస్తూనే ఉన్నారు. 72 సంవత్సరాల లో ఎక్కడ అలసట లేకుండా ఆరోగ్యంగా తన పనులు తాను చేస్తూ... తన వృత్తిలో మంచి నైపుణ్యంతో రిపేర్లు చేస్తూ ప్రజల నుండి మన్ననాలు పొందుతున్నారు. ప్రజా గొంతుక వార్త వెలుగు చూసింది.

# బాల్య వివాహాలు చట్టపరంగా నేరం అశ్రీత ఎన్జీవో వాల్ పెయింటింగ్ ద్వారా అవగాహన కార్యక్రమం

ప్రజా గొంతుక/రంగారెడ్డి జిల్లా బ్యూరో




హైదరాబాద్: బాల్య వివాహాల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు తెలంగాణ రాష్ట్రంలోని అశ్రీత ఎన్జీవో ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టింది. ప్రాజెక్ట్ డైరెక్టర్ నాగరాజు, కోఆర్డినేటర్లు పర్వతాలు, మాధవి రెడ్డి, కమ్యూనిటీ సోషల్ వర్కర్లు దశరథం, జి. రాధిక, పద్మ, హేమలత, సునీత, అనూష, భారతి, వీరబాబు, రామకృష్ణ, తెరాస్,, వీరి సహకారంతో ఈ ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు."బాల్య వివాహాలు చట్టపరంగా నేరం" అనే సంకల్పంతో ప్రభుత్వ భవనాలు, స్కూల్ గోడలు, బస్టాండ్లు, ఆసుపత్రుల వద్ద వాల్ పెయింటింగ్ ప్రచారం నిర్వహించి, సమాజాన్ని చైతన్యవంతం చేస్తున్నారు.ఈ సందర్భంగా అశ్రీత ఎన్జీవో ప్రతినిధులు మాట్లాడుతూ, "బాల్య వివాహాలు సమాజాన్ని వెనక్కి తోసే ప్రమాదకరమైన రుగ్మత. చిన్నారులకు విద్య, ఆరోగ్య పరిరక్షణ అవసరం. బాల్య వివాహాలను నిరోధించేందుకు చట్టాలు కఠినంగా అమలు కావాలి. ప్రజల్లో అవగాహన పెరిగేలా నడుం బిగించాలని" తెలిపారు.ఈ ప్రచారంలో స్థానిక యువత, విద్యార్థులు, సామాజిక కార్యకర్తలు, వాల్ పెయింటర్లు భాగస్వాములై, గోడలపై బాల్య వివాహాల ప్రభావాన్ని వివరించే సందేశాలు చిత్రిస్తున్నారు. సమాజంలో బాల్య వివాహాలను నిర్మూలించేందుకు అందరూ కలిసి కృషి చేయాలని అశ్రీత ఎన్జీవో పిలుపునిచ్చింది.

# రాజీవ్ యువ వికాసం సద్వినియోగం చేసుకోవాలి

తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్ దుగ్గొండి



రాజీవ్ యువ వికాస పథకం గ్రామీణప్రాంతాల యువత సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని గిర్నిబావి జీఆర్బీ ఫంక్షన్ హాల్లో మండల పార్టీ అధ్యక్షులు ఎర్రల్ల బాబు అధ్యక్షతన జరిగిన రాజీవ్ యువ వికాస పథకం సమావేశానికి శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ యువ వికాసం పథకానికి అర్హులైన నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ ల ద్వారా రాష్ట్ర ప్రభుత్వం 6 వేల కోట్లతో ఈ పథకాన్ని తీసుకురావడం హర్షణీయమని అన్నారు.మండల యువతీ, యువకులు ఈ మంచి అవకాశాన్ని సద్వినియోగ పరచుకోడానికి అందరూ దరఖాస్తు చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ దంజ్య నాయక్, జిల్లా యూత్ నాయకులు వేముల ఇంద్రదేవ్, మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓలిగే నర్సింగ రావు, మండల యూత్ అధ్యక్షుడు కొత్తకొండ రవి వర్మ, డ్యాగం శివాజీ, బండారి ప్రకాష్, గోపి, గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామ పార్టీ యూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా టీజీ ఈ జె ఏ సి కో చైర్మన్గా ఐ కృష్ణార్జునరావ్ కార్యదర్శిగా అంతోటి తిరుపతిరావు ఎన్నిక

హర్షం వ్యక్తం చేసినటీ జి జె ఎల్ ఏబి475 ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు

ఖమ్మం జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ అధ్యాపక ఉద్యోగులకు సంబంధించిన టీజీ ఈ జె ఏ సి ఖమ్మం జిల్లా కమిటీ లో కో చైర్మన్గా నాగులవంచ ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకుడు ఐ కృష్ణార్జునరావ్ మరియు కార్యదర్శిగా బోనకల్ ప్రభుత్వ జూనియర్ కళాశాల చరిత్ర అధ్యాపకుడు అంతోటి తిరుపతిరావు ఎన్నిక కావడం పట్ల తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ 475 రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కొప్పిశెట్టి సురేష్ రాష్ట్ర మహిళా కార్యదర్శిలు రజియా సుల్తానా షాహినా బేగం ఖమ్మం జిల్లా టీ జీ జె ఎల్ ఏ 475 అధ్యక్ష కార్యదర్శులు గుమ్మడి మల్లయ్య కొండా వినోద్ బాబు రాష్ట్ర కౌన్సిలర్ కంచర్ల శ్రీకాంత్ వర్కింగ్ ప్రెసిడెంట్ పి మురళి కృష్ణ కోశాధికారి భాస్కర్ రాష్ట్ర కౌన్సిలర్ పి సత్యనారాయణ రాష్ట్ర కౌన్సిలర్ నరసింహారావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు.ఉద్యోగులు ఉపాధ్యాయులు అధ్యాపకులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కార దిశగా కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.






# మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయాలి. మొక్కజొన్నకు గిట్టుబాటు ధరకల్పించాలి

సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు డిమాండ్...
ప్రజా గొంతుక న్యూస్ /మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేయాలని మొక్కజొన్నకు గిట్టుబాటు ధర కల్పించాలని సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముష్టికుంట్ల గ్రామంలో ఏఐకేఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కర రావులతో కలిసి ఆయన కల్లాల్లో ఎండబోసిన మొక్కజొన్నలను పరిశీలించి రైతుల సమస్యలు తెలుసుకున్నారు. ఇప్పటికే మిరప పంటకు గిట్టుబాటు ధర రాక రైతులు ఆత్మహత్య చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సన్న వడ్లకు ఇప్పటికీ బోనస్ ఇవ్వడంలో ప్రభుత్వ%శీ% విఫలం చెందిందని విమర్శించారు. ఇప్పటికైనా మొక్కజొన్న కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై ప్రభుత్వం దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు చిరునోముల గ్రామ కన్వీనర్ గుంపుల జయరాజు రైతులు బొడ్డుపల్లి రామారావు రైతులు బొడ్డుపల్లి సత్యం బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# టీఆర్పీఎస్ మండల కార్యవర్గం ఎన్నిక

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 27 :




హనుమకొండ జిల్లా శాయంపేట మండలంలోతెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం(టీఆర్పీఎస్ ) మండల కార్యవర్గాన్ని గురువారం మండల కేంద్రం లోని చేనేత సహకార సొసైటీ లో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా సామల మధుసూదన్ ఇటీవల ఎన్నిక కాగా, గౌరవ అధ్యక్షులుగా వావిలాల వేణుగోపాల్ ప్రసాద్, కందగట్ల ప్రకాష్, ఉపాధ్యక్షులుగా బాసని చంద్రమౌళి, గుర్రం అశోక్, ప్రధాన కార్యదర్శి సామల రవీందర్, కోశాధికారిగా రంగు శ్రీధర్, సహాయ కార్యదర్శులు బడుగు రవీందర్, బాసని సదాశివుడు, కార్యనిర్వాహకులు బాసని నాగభూషణం, సోషల్ మీడియా ఇంచార్జిలు బడుగు అశోక్, దాసి శ్రావణ్ కుమార్, ముఖ్య సలహాదారులు పల్నాటి జలేందర్, బాసని లక్ష్మీ నారాయణ, బూర ఈశ్వరయ్య, సామల మల్లయ్య, బాసని కుమారస్వామిలు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రాష్ట్ర నాయకుడు బాసని చంద్ర ప్రకాష్ వెల్లడించారు. ఈ సందర్భంగా చంద్రప్రకాష్తో పాటు పలువురు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపి, గ్రామాలలో సంఘ సభ్యత్వాలు చేయించాలని సభ్యత్వ పుస్తకాలను గ్రామ కమిటీలకు అందజేశారు. పద్మశాలి సంఘం సంక్షేమానికి కృషి చేయాలని సూచించారు.

# బీజేపీ ఆధ్వర్యంలో ప్రజా అభిప్రాయం దరఖాస్తు సేకరణ

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 2023 ఎన్నికల సందర్భంగా అనేక హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పటికీ 15 నెలలు గడిచిన ఇచ్చిన హామీలను ఆరు గ్యారెంటీలను నెరవేర్చకపోవడంతో మసీదుగూడెం బిజెపి ఇంచార్జ్ తేలుకుంట్ల శ్రీధర్ ఆధ్వర్యంలో మండలంలోని మసీదు గూడెంలో గ్రామంలో ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేందుకు మహిళలకు మహాలక్ష్మి పథకం కింద 2,500, వృద్ధాప్య పింఛన్లు చేయూత 4000 ప్రజలలో చైతన్యం తీసుకువచ్చేందుకు ప్రజల నుండి ప్రజాభిప్రాయం దరఖాస్తు సేకరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఇట్టి దరఖాస్తులనుమండల రెవెన్యూ అధికారులకు ఆర్డీవో జిల్లా కలెక్టర్ అందజేస్తామని తెలిపారు.6 గ్యారంటీల పథకాలు అమలు చేసేవరకు భారత జనతా పార్టీ ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం వల్ల ప్రజల నుండి మంచి స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలోమునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు చినుకని మల్లేష్ యాదవ్,కట్ట కృష్ణ, కాయితి ముత్యాలు, దేవరకొండ సైదా చారి, తెలుకుంట్ల శ్రీకాంత్,దిండు భాస్కర్,వినయ్ రెడ్డి,కొండూరు వికాస్,మోర నాగేష్, మేకల మల్లారెడ్డి, వాకిటి శివా రెడ్డి, ధర్మరెడ్డి నాయకులు పాల్గొన్నారు.



## .ఎల్కూర్ పాఠశాలను సందర్శించిన ఎంఈఓ.

మండల విద్యాధికారి జి. సురేష్,
గద్వాల జిల్లా ప్రతినిధి మార్చి 27 (ప్రజా గొంతుక ):

గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని ఎల్కూర్ గ్రామంలో గురువారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ను బోజనసమయములో సందర్శించడం జరిగింది. మెనూ ప్రకారం మధ్యాహ్న బోజనమును నిర్వహించవలెనని అదేవిధముగా వారానికి మూడుగుడ్లు తప్పనిసరిగా విద్యార్థులకు అందజేయడం జరగాలని చెప్పారు.మధ్యాహ్న భోజనాన్ని పరేశిలించి సంతృప్తి వ్యక్తపరచడము జరిగింది మండల విద్యాధికారి.

## మామను కొట్టిన కేసులో కోడలికి జైలు

ప్రజా గొంతుక ప్రతినిధి / శాయంపేట మార్చి 27 :

హనుమకొండ జిల్లా శాయంపేట మండలం గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన పోతులత అనే మహిళకు మామను కొట్టిన విషయంలో మేజిస్ట్రేట్ మూడు సంవత్సరాల సాధారణ జైలు 5000 జరిమానా విధించింది వివరాల్లోకి వెళితే గంగిరేణి గూడెం గ్రామానికి చెందిన పోతు రాములు ను 2019 లో తన మామతో భూమి విషయంలో లత గొడవపడి తన మామను గుణపెంకతో కొట్టగా రాములు లత పై పోలీస్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా ఆమెపై కేసు నమోదు అయింది అనంతరం పోలీసులు చార్జిషీట్ చేసి పరకాల మెజిస్ట్రేట్ కు పంపగా మెజిస్ట్రేట్ అయిన లింగం సాక్షులను విచారించగా లతకు మెజిస్ట్రేట్ లింగం ఐదు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష 5000రూ/- జరిమానా విధించడం జరిగింది. ఈ కేసులో సాక్షులను విచారించడంలో ఏపీపీ రుధిర ను వృద్ధులను నిందితురాలికి శిక్ష పడేలా కోర్టు విధులు సక్రమంగా నిర్వర్తించిన కోర్టు కానిస్టేబుల్ రతీష్ ను సిఐ రంజిత్ రావు ,ఎస్సై పరమేశ్వర్ లు అభినందించారు.

## దశ దినఖర్మలో పాల్గొని నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

ప్రజా గొంతుక న్యూస్/ మధిర ప్రతినిధి ఇరుగు పుల్లారావు



మధిర పట్టణంలో బంజారా కాలనీ నందు పట్టణ కాంగ్రెస్ నాయకులు ఆదిమూలం శ్రీనివాసరావు దశ దినఖర్మలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నివాళులర్పించారు, మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యక్రమాలలో అందరితో కలిసి చురుగ్గా పాల్గొన్న ఆదిమూలం శ్రీనివాసరావు లేకపోవడం చాలా బాధాకరం అన్నారు.. ఈ కార్యక్రమంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సూరం శెట్టి కిషోర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగా హనుమంతరావు మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు ఐలూరి సత్యనారాయణ రెడ్డి మాజీ కౌన్సిలర్లు మల్లాది వాసు కోన ధని కుమార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాటిబండ్ల సత్యంబాబు మండల ఎస్సీసెల్ అధ్యక్షుడు దారా బాలరాజు మార్కెట్ కమిటీ డైరెక్టర్ బాణావత్ వెంకటరమణ నాయక్ టీవీ రెడ్డి మరియు వివిధ హోదాలలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని నివాళులర్పించారు.

# నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలి...

రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్ 50% కొనుగోలు కేంద్రాలను మహిళా సంఘాల ద్వారా ఏర్పాటు చేయాలి
పెండింగ్ కమిషన్ బకాయిలు ఐకెపి కేంద్రాలకు చెల్లించేలా చర్యలు వృద్ధాప్య ఫించన్ దారులు మరణిస్తే కుటుంబంలో మరొకరికి ఫించన్ మంజూరు వెంటనే చేపట్టాలి ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం







సెర్ఫ్ క్రింద నిర్దేశించుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్ అన్నారు. గురువారం రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్ సెర్ఫ్ కార్యక్రమాల పై సెర్ఫ్ సీఈఓ డి.దివ్య తో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. రాష్ట్ర పంచాయతీ శాఖ కార్యదర్శి డీ.ఎన్.లోకేష్ కుమార్ మాట్లాడుతూ, యాసంగి మార్కెటింగ్ సీజన్ లో సెర్ఫ్ ద్వారా ఏర్పాటు చేయబోయే ఐకేపి కొనుగోలు కేంద్రాల సంఖ్య గణనీయంగా పెంచాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. ప్రస్తుతం 33% ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఈ సీజన్ నుంచి 50 శాతానికి పెంచేలా ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. జిల్లాలలో ఇతర శాఖల ద్వారా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాలు చేయలేని పక్షంలో ఆ కేంద్రాలను ఐకేపి లకు బదిలీ చేయాలని, అదనపు వారి ధాన్యం దిగుబడి నేపథ్యంలో నూతన కేంద్రాల ఏర్పాటు సైతం స్వశక్తి మహిళా సంఘాలచే ప్రారంభించాలని కలెక్టర్ లకు తెలిపారు. ఐకెపి కొనుగోలు కేంద్రాలకు అవసరమైన తేమ శాతం యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు, ఇతర సామాగ్రి అందించాలని అన్నారు. నూతనంగా ఏర్పాటు చేసే కొనుగోలు కేంద్రాల మహిళ సంఘాల సభ్యులకు అవసరమైన శిక్షణ అందించాలని అన్నారు. కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినందుకు పౌరసరఫరాల శాఖ నుంచి రావాల్సిన కమిషన్ మహిళా సంఘాలకు అందడం లేదని దీని పై జిల్లా స్థాయిలో కలెక్టర్లు సమీక్ష నిర్వహించి పెండింగ్ కమిషన్ చెల్లింపులు పూర్తయ్యేలా చూడాలని, గన్ని బ్యాగులు రీకన్సిలేషన్ ప్రక్రియ చేపట్టాలని అన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా ప్రతి మండలంలో గోదాముల నిర్మాణానికి సంకల్పించారని, ప్రస్తుతం ఏ మండలాల్లో గోడౌన్లు లేవు గుర్తించి అక్కడ మహిళా సంఘాల ద్వారా గోడౌన్ నిర్మించేందుకు గల అవకాశాలను పరిశీలించాలని కలెక్టర్ సూచించారు. స్వశక్తి మహిళా సంఘాలచే రైస్ మిల్లుల ఏర్పాటు ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. పౌర సరఫరాల శాఖ , సెర్ఫ్ సమన్వయంతో భారత ఆహార సంస్థకు బియ్యం సరఫరా చేసే దిశగా కార్యాచరణ తయారు చేసుకోవాలని అన్నారు. దివ్యాంగులకు యూ.డి.ఐ.డి కార్డుల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి దివ్యాంగులకు నిర్ధారణ పరీక్షల నిర్వహణ కోసం స్లాట్ బుకింగ్ ప్రక్రియ ప్రారంభించాలని అన్నారు. నూతన దరఖాస్తులలో రీన్యూవల్స్ కు ప్రాధాన్యతగా షెడ్యూల్ చేయాలని అన్నారు. నిర్ధారణ క్యాంపు ల నిర్వహణ కోసం ఆసుపత్రిలో అవసరమైన సదుపాయాల కల్పనకు ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ లకు సూచించారు. దివ్యాంగులకు ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరమైన వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, అవసరమైన నిధులు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు.కుటుంబంలో వృద్ధాప్య పింఛన్ పొందుతున్న వృద్ధులు ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామికి అర్హత ఉంటే వెంటనే పెన్షన్ మంజూరు చేయాలని కలెక్టర్ లకు సూచించారు. డిఆర్డిఓ, ఎంపిడిఓ, పంచాయతీ కార్యదర్శి, మున్సిపల్ కమిషనర్లతో సమావేశం నిర్వహించి ఇటువంటి కేసుల సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు.3 నెలలు ఫించన్ తీసుకొని లబ్ధిదారుల వలస వెళ్లినట్లు షిష్టం నమోదు చేస్తుందని అన్నారు. ప్రస్తుతం మన దగ్గర 2 లక్షల 55 వేల 262 లబ్ధిదారుల వలస వెళ్లినట్లు ఉందని, ఈ వివరాలను అధికారులు రివ్యూ చేసుకొని పెన్షన్ తీసుకోక పోవడానికి గల కారణాలు తెలుసుకోవాలని, లబ్ధిదారులు మరణిస్తే వివరాలను అప్ డేట్ చేయాలని అన్నారు.ప్రతి ప్రభుత్వ పాఠశాలను స్వశక్తి మహిళా సంఘాలతో ట్యాగింగ్ చేసి స్కూల్ యూనిఫాం కుట్టు ప్రక్రియ సకాలంలో జరిగేలా చూడాలని అన్నారు. స్కూల్ యూనిఫాం కుట్టు పనులకు సంబంధించి అవసరమైన కటింగ్ మిషన్, ఇతర పరికరాలు సిద్ధం చేసుకోవాలని, మహిళా సంఘాల ద్వారా కుట్టు పనులు వేగవంతం అయ్యేలా చూడాలని , జూన్ నెల వరకు ఈ పనులు పూర్తి కావాలని అన్నారు. స్కూల్ యూనిఫామ్ కుట్టు పనులకు సంబంధించి కూలీ క్రింద 50 రూపాయలు మాత్రమే వచ్చినట్లు మహిళా సంఘాల సభ్యులు చెబుతున్నారని, దీనిని క్షేత్రస్థాయిలో కలెక్టర్లు రివ్యూ చేసి పెండింగ్ చెల్లింపులకు సంబంధించిన బిల్లులు సమర్పించేలా చూడాలని, ప్రభుత్వానికి సమర్పించిన ప్రతి బిల్లు చెల్లింపు పూర్తవుతుందని అన్నారు.స్వశక్తి మహిళ సంఘాల ద్వారా సృష్టించబడిన స్విచ్చింగ్ సెంటర్ లు పూర్తి స్థాయిలో వినియోగించేలా ప్రణాళికలు తయారు చేయాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు యూనిఫామ్ కుట్టిన తర్వాత ప్రైవేట్ గా కూడా కుట్టు పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. బ్లౌజ్, పెటికోట్ కుట్టడం వంటి ఆర్డర్ తీసుకోవాలని అన్నారు. మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి నిర్ణయించారని, ముందుగా జిల్లా స్థాయిలో పెట్రోల్ బంకుల ఏర్పాటుకు అనువైన భూములు గుర్తించాలని అధికారులకు సూచించారు. అసెంబ్లీ నియోజకవర్గాలు, మండల కేంద్రాల స్థాయిలలో కూడా పెట్రోల్ బంకుల ఏర్పాటుకు కార్యాచరణ ఉంటుందని ఆయన అధికారులకు తెలిపారు. మహిళల చేపట్టే పెట్రోల్ బంక్ లలో ఎలక్ట్రిక్ వాహనాల చార్జింగ్ స్టేషన్, పిల్లలు ఆడుకునేందుకు ఆట స్థలం, క్యాంటీన్, చిన్న చిన్న హోటల్స్ ఏర్పాటు చేసేందుకు వీలుగా ఉండాలని అన్నారు. మహిళా శక్తి మాల్స్ ఏర్పాటు కూడా అవకాశాలు కల్పించాలని అన్నారు. గ్రామీణ సెల్ఫ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు కు అనువైన స్థలాల ఎంపిక చేయాలని , అనువైన స్థలం ఎంపిక చేసిన వెంటనే ఎన్.ఆర్.ఐ.టి నుంచి 50 లక్షల రూపాయల గ్రాంట్ వస్తుందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ కింద షాప్స్ ఏర్పాటుకు ప్రతి జిల్లాకు లక్ష్యాలు నిర్దేశించడం జరిగిందని అన్నారు. ఇందిరా మహిళా శక్తి బజార్ లలో ప్రజలకు అవసరమైన సామాగ్రి అందుబాటులో ఉండాలని, బజార్ ఎల్లప్పుడూ ప్రజలతో కిటకిటలాడేలా ఏర్పాటు చేయాలని అన్నారు. జిల్లాలలో వివిధ సమయాలలో నిర్వహించిన తనిఖీలలో అవకతవకలు గమనించి లైసెన్స్ రద్దు చేసిన పెట్రోల్ బంక్ లను మహిళా సంఘాలకు కేటాయించాలని అన్నారు. మహిళా సంఘాల సభ్యులకు 10 లక్షల ప్రమాద బీమా, 2 లక్షల సాధారణ బీమా పథకం ప్రభుత్వం అమలు చేస్తుందని, మరణించిన మహిళా సంఘాల సభ్యుల సరైన డాక్యుమెంట్ లను పరిశీలించి సరైన లబ్ధిదారులకు ఈ సహాయం అందేలా చూడాలని అన్నారు.జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా రివ్యూ నిర్వహించి జిల్లాలో ఎంతమంది మహిళా సంఘాల సభ్యులు మరణించారు, వారిలో ఎంత మందికి ప్రమాద బీమా, సాధారణ భీమా అమలు అవుతుంది పరిశీలించి సంబంధిత లబ్ధిదారులకు సహాయం అందజేయాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, పెద్దపెల్లి జిల్లాలో సుల్తానాబాద్, మంథని రహదారి వద్ద మహిళా సంఘాలచే పెట్రోల్ బంక్ ఏర్పాటుకు అనువైన స్థలాలను పరిశీలిస్తున్నామని, త్వరలోనే స్థల ఎంపిక చేసి సంబంధిత ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ట్రైనింగ్ సెంటర్ త్వరగా ఏర్పాటు చేయాలని,లోన్ బీమా,ప్రమాద బీమా క్లెయిమ్స్ తొందరగా పంపించాలని తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ ఎం. కాళిందిని, అడిషనల్ డి ఆర్ డి ఓ రవికుమార్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి వారిఒడిబియ్యంకార్యక్రమం

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



చౌటుప్పల్ మున్సిపాలిటీ లోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం కళ్యాణ మహోత్సవం మరియు బ్రహ్మోత్సవాలలో భాగంగా శ్రీ వెంకటేశ్వర స్వామి వారి వడిబియ్యం కార్యక్రమం నిర్వహించి వచ్చిన భక్తులకు అన్నప్రసాదం కార్యక్రమం దాతలకు సత్కారం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో దేవాలయం అద్యక్షుడు నాగిళ్ళ రామచంద్రం ప్రధాన కార్యదర్శి ఉదరి శంకర్ అద్యక్షుడు గుజ్జులా సురేందర్ రెడ్డి గౌరవ సలహాదారులు బత్తుల శ్రీశైలం గౌడ్ బడుగు మాణిక్యం కమిటీ సభ్యులు చింతల ప్రభాకర్ రెడ్డి ఉప్పగుల శ్రీను ఉదరి శ్యామ్ ఎలుకరాజు మల్లేష్ (నాగరాజు) కానుగు శేఖర్ తూర్పునూరి మల్లేష్ గౌడ్ తూర్పునూరి నరసింహ గౌడ్ ఆరుట్ల లింగస్వామి నకరకంటి శ్రీశైలం చెవగోని మహేష్ గౌడ్ ఉయ్యాల పల్లవి బడుగు పద్మ ఉదారి యాదయ్య నల్ల గణేష్ యాదవ్ మరియు అన్నదానం పోషకులు ప్రియాంక హాస్పటల్ శ్వేత ప్రియాంక సుధీర్ ఆలయం అర్చకులు పగిడోజు సంతోష్ కుమార్బ్యాల్యం వెంకటచలపతి నాంపల్లి శ్రీను ఉదారి మరియ్య చెవగోని రమేష్ గౌడ్ గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అక్రమ అరెస్టు పట్ల ఖండన

సిపిఎం సీనియర్ నాయకులు బొమ్మిడి లక్ష్మీనారాయణ

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



2007 లో అప్పటి ప్రభుత్వం పేదలకు ఇచ్చిన ఇండ్ల స్థలాలను, రోడ్లతో సహా 350 ఎకరాల ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్న రామోజీ ఫిలిం సిటీ యాజమాన్యంపై కేసులు నమోదు చేయాలని, ఆందోళనలో పాల్గొన్న సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీని అక్రమ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని వాణిజ్య భవన్ సిపిఎం సీనియర్ నాయకులు బొమ్మిడి లక్ష్మినారాయణ తెలిపారు. గురువారం వాణిజ్య భవన్ సెంటర్ లో రాష్ట్ర ప్రభుత్వం అక్రమ అరెస్టుకు నిరసనగా ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అప్పటి ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన ఇళ్ల స్థలాల్లో ఇండ్లు నిర్మించుకోవడానికి వెళ్ళిన పేదలను, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీతో పాటు, జిల్లా నాయకులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.రామోజీ ఫిలింసిటీ వద్ద నాగన్‌పల్లి, పోల్కంపల్లి గ్రామాలకు చెందిన దాదాపు 700 మంది పేదలకు ఒక్కొక్కరికి 60 గజాల చొప్పున 2007 సంవత్సరంలో ప్రభుత్వం పట్టాలిచ్చిందని అన్నారు. కానీ ఆ భూమి మీదకు ప్రజలు వెళ్లి నివాసం ఏర్పాటు చేసుకోకుండా రామోజీ సంస్థ దారిని ఆక్రమించి, చుట్టూ గోడ నిర్మించి సెక్యూరిటీని పెట్టి అడ్డుకుంటున్నదని ఆరోపించారు.స్థలాలలోకి వెళ్ళిన 75 మంది పేదలపై గతంలో అక్రమ కేసులు పెట్టి సంవత్సరాల తరబడి కోర్టులు చుట్టూ తిప్పిందని అన్నారు . జిల్లా కలెక్టర్, పోలీస్ యంత్రాంగం, స్థానిక ఎంఎల్ఏ జోక్యం చేసుకుని దీనిని పరిష్కరించకుండా జాప్యం చేస్తూ, రామోజీ సంస్థకే అనుకూలంగా వ్యవహరిస్తున్నరని ఆరోపించారు. ఈ నేపథ్యంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో 400 మంది లబ్దిదారులను వారికి ఇచ్చిన స్థలాల వద్దకు తీసుకెళ్లడంతో పోలీసులు నాయకులపై, పేదలపై కర్కశంగా ప్రవర్తించి అరెస్టులు చేసిందనీ, అరెస్టు చేసిన వారిని తక్షణమే బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు చిత్రం భద్రమ్మ, గోగుల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య కు నిరసనగా భారీ నిరసన ర్యాలీ

రీచ్ ఇండియా సంస్థ చైర్మన్ రెవ ధరవత్ లాకు రేణుక భాయ్ తెలంగాణా రాష్ట్ర క్రైస్తవ నాయకులు ఇరుగు సంసోన్,బిషప్ దుర్గం ప్రభాకర్ సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్ ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:



సూర్యాపేటపట్టణం ఖమ్మం రోడ్డు లోని అంబేద్కర్ బొమ్మ సెంటర్ లో సూర్యాపేట నియోజకవర్గ పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్, రీచ్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో పాస్టర్ ప్రవీణ్ పగడాల హత్య పై భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు .ఈ కార్యక్రమం లో తెలంగాణా మైనారిటీ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్రఅధ్యక్షులు ఇరుగు సంసోను, ప్రధాన కార్యదర్శి బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ నిన్నటి రోజు పాస్టర్ ప్రవీణ్ పగడాల క్రైస్తవ నాయకులను హత్య చేసిన దుండగులు ఎంతటి వారినైనా వదిలిపెట్టేది లేదని,న్యాయం జరిగే వరకు న్యాయపోరాటం చేస్తామని అన్నారు. సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ. జలగం జేమ్స్,వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొజ్జ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ ప్రవీణ్ పగడాల హత్య ను తీవ్రంగా ఖండిస్తున్నామని, ఇది హెయమైన పిరికి పందా చర్య అనీ అన్నారు ఈ కార్యక్రమం లో సూర్యాపేట పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ బ్రదర్ బొల్లు జాన్ పాల్,రెవ పంది మార్క్,పట్టణ కోశాధికారి పాస్టర్ స్పర్జన్ రాజు,పాల్వాయి అజయ్ పాస్టర్ సామెల్ 100 మంది పైగా పాస్టర్స్ పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

# సమాజ సేవలో యువత ముందు ఉండాలి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

బోస్ ఫెలోషిప్ వాలంటీర్లకు ప్రత్యేక అభినందనలు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం






సమాజ సేవలో యువత ముందు ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో బోస్ ఫెలోషిప్ వాలంటీర్లు చేపట్టిన యంగ్ ఒరిటర్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, ప్రతి విద్యార్థికి కనీస అభ్యసన సామర్థ్యాలు అందించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని అన్నారు. సామాజిక ఆర్థిక కారణాల కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో కొంతమేర తల్లిదండ్రులు పిల్లల చదువులపై అధికంగా శ్రద్ధ పెట్టలేక పోవచ్చుని, ఈ కారణంగా విద్యార్థులు వెనుకంజలో ఉండకుండా సంబంధిత గ్రామాల యువత ముందుకు వచ్చి ఆ విద్యార్థులకు మెరుగైన విద్య అందేందుకు స్వచ్ఛందంగా పనిచేయాలని కలెక్టర్ తెలిపారు. బోస్ ఫెలోషిప్ కార్యక్రమం క్రింద 8 నెలల నుంచి వాలంటీర్లుగా పనిచేస్తున్న డిగ్రీ కళాశాల విద్యార్థులు జిల్లాలో ఎంపిక చేసిన 30 ప్రభుత్వ పాఠశాలల్లోని ప్రాథమిక తరగతి విద్యార్థులకు వివిధ ఆక్టివిటీస్ ద్వారా విద్యాబోధన చేయడం కలెక్టర్ అభినందించారు. యంగ్ ఓరెటర్ అనే కార్యక్రమానికి ప్రారంభించి ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు ఆంగ్లం మాట్లాడేందుకు వారికి ఇంగ్లీష్ స్కిన్ అభివృద్ధి చేసేందుకు వాలంటీర్లు కృషి చేయడం ప్రశంసనీయమని అన్నారు. వాలంటీర్ల శిక్షణలో ప్రాథమిక తరగతి విద్యార్థులు ఆంగ్ల భాషలో మంచి ప్రదర్శన కనబరిచారని కలెక్టర్ తెలిపారు.డిగ్రీ చదివే విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంచుకొని దేశానికి ఉపయోగపడే కార్యక్రమాలను కొనసాగించాలని కలెక్టర్ సూచించారు. యువత వారి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీస అభ్యాసన సామర్థ్యాలు కల్పించేందుకు తమ వంతు సహకారం అందించాలని కోరారు.సమాజానికి మంచి చేసే కార్యక్రమాలను చేపట్టే యువతకు జిల్లా యంత్రాంగం తరుపున సంపూర్ణ సహకారం ఎల్లప్పుడూ అందించడానికి ముందు ఉంటామని కలెక్టర్ తెలిపారు. యువత మంచి మార్గంలో నడుస్తూ గొప్ప విజయాలు సాధించాలని, సమాజ శ్రేయస్సు కొరకు మరింత ఉన్నతమైన కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ ముగింపు కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు, ప్రాథమిక తరగతి పిల్లలు నిర్వహించిన వివిధ నృత్య ప్రదర్శనలు వీక్షకులను అలరించాయి. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి. మాధవి, ఏం.ఎం.ఓ డాక్టర్ పీఎం షేక్, యంగ్ ఓరెటర్ విద్యార్థిని విద్యార్థులు, బోస్ ఫెలోషిప్ వాలంటీర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ స్కాలర్షిప్ రియాంబర్స్మెంట్ విడుదల చేయాలి...

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం







ఎస్ఎఫ్ఐ పెద్దపల్లి జిల్లా 4వ మహాసభలు ఎస్ఎఫ్ఐ కార్యాలయం వద్ద నిర్వహించారు, ఈ మహాసభలకు ముందు జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ ఎస్ఎఫ్ఐ స్వాతంత్రం ప్రజాస్వామ్యం సోషలిజం జెండాను ఆవిష్కరించి ప్రారంభించుకోవడం జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథులుగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు శనిగరపు రజినీకాంత్, దామోదర కిరణ్ లు హాజరై మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో సుమారు 7,500 కోట్ల రూపాయల పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబేర్స్మెంట్ బకాయిలు ఉన్నాయి ఒకపక్క విద్యార్థులు పై చదువులకు వెళ్లేందుకు తమ సర్టిఫికెట్లు కోసం కళాశాలకు తిరుగుతున్నారు, ప్రైవేట్ యజమాన్యాలకు రియంబేర్స్మెంట్ ప్రభుత్వం మాకు చెల్లించలేదని విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రాష్ట్రంలో కేవలం రియంబర్స్మెంట్ ఆధారంగా నడిచే బడ్జెట్ కళాశాలలు దివాలా తీస్తున్నాయి వేల సంఖ్యలో ఉపాధ్యాయ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. రాష్ట్రంలో రెగ్యులర్ ఎంఈఓ డీఈఓ డిప్యూటీఓ, డీఈఓ, పోస్టులు భర్తీ చేయాలి. ప్రభుత్వ పాఠశాలలో నాన్ టీచింగ్ సిబ్బంది స్కావెంజర్ నియమించాలి ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలలో నివాసం ఉన్న విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచి నూతన మెనూ ప్రకారం పౌష్టికారమైన భోజనం అందించాలి పెండింగ్లో ఉన్న మెస్ బకాయిలు విడుదల చేయాలి. అద్దె భవనం ఉన్న హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలి ప్రభుత్వ జూనియర్ కళాశాల మధ్యాహ్న భోజనం పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చి ఇప్పటివరకు అమలు చేయలేదు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విద్య రంగానికి 15% నిధులు కేటాయిస్తామని ఎన్నికల హామీలు ఇచ్చి అధికారంకు వచ్చినంక 7.57 కేటాయించడం సిగ్గుచేటు కొఠారి కమిషన్ ప్రకారం విద్యారంగానికి 30% నిధులు కేటాయించాలి ప్రభుత్వ యూనివర్సిటీల పరిరక్షణ కోసం ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలు కళాశాలలో ప్రభుత్వ నిబంధనలు విరుద్ధంగా ఇష్టానుసారంగా లక్షల రూపాయలు వసూలు చేస్తున్నారు ప్రభుత్వం చోద్యంగా చూస్తుంది పేదల నియంత్రణ చట్టం అమలు చేయాలి. అదేవిధంగా ప్రభుత్వ సంవత్సర కాలంలో రాష్ట్రంలో విద్యారంగ సమస్యలపై సమీక్ష చేయడానికి కనీసం విద్య శాఖ మంత్రిని నియమించలేదు తక్షణమే విద్యాశాఖ మంత్రి నియమించాలి మరియు నూతన విద్యా విధానం రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలి ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేని పక్షంలో రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పూనుకుంటామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్ల సందీప్ జిల్లాల ప్రశాంత్, నాయకులు అరవింద్, ఆదిత్య ,అభిరామ్, సిద్ధార్థ, రాజు ,మణిరత్నం రాజ్ కుమార్ ,శివ తదితరులు పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బీసీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలి...


జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

ఏప్రిల్ 5 లోపు రాజీవ్ యువ వికాసం పథకం క్రింద బీసీ నిరుద్యోగ యువత దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు ద్వారా ఆర్థిక పురోగతి పెంపొందించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రాజీవ్ యువ వికాసం పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రకటించిందని తెలిపారు. ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం కుల ధ్రువీకరణ పత్రం ఫోటో ,స్టడీ సర్టిఫికెట్, మొబైల్ నెంబర్, రవాణా రంగ పథకాల కోసం శాశ్వత డ్రైవింగ్ లైసెన్స్, వ్యవసాయ పథకాల కోసం పట్టాదార్ పాస్ పుస్తకం, దివ్యాంగులు సదరం సర్టిఫికెట్, హానీ కలిగించే సమూహ ధృవీకరణ పత్రాలతో ఆన్ లైన్ నందు దరఖాస్తుల సమర్పించాలని అన్నారు. ఆదాయ పరిమితి గ్రామీణ ప్రాంతాల్లో లక్షా 50 వేల రూపాయల, పట్టణ ప్రాంతాల్లో 2 లక్షల రూపాయల లోపు ఉండాలని అన్నారు.జిల్లా వ్యాప్తంగా ఆసక్తి అర్హత గల నిరుద్యోగ బీసీ యువత ఆన్ లైన్ పోర్టల్ %ష్ట్రజూం:‌//స్త్రశీఎఎఎంఅవష.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్సైట్ నందు ఏప్రిల్ 5లోగా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు యువత మరిన్ని వివరాలకు గ్రామీణ ప్రాంతాల్లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాన్ని, పట్టణ ప్రాంతాల్లో మునిసిపల్ కమిషనర్ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని జిల్లా బీసీ అభివృద్ధి అధికారి జే. రంగారెడ్డి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# శేరిలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధిపై అసెంబ్లీలో మాట్లాడిన ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 27 (ప్రజాగొంతుక):



శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలపై మరియు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులు పెండింగ్ లో ఉన్న రోడ్ల విస్తరణ పనులు, పారిశుధ్య కార్మికుల సమస్యలు, వీధి దీపాలు వంటి అంశాల పై ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అసెంబ్లీలో మాట్లాడారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం దేశంలోనే పెద్ద నియోజకవర్గమని ,అత్యధిక ప్రజానీకం నివసిస్తున్న ప్రాంతమని ,ముంబాయి జాతీయ రహదరికి ఇరువైపులా ఉన్న భాగం ఒక వైపు రోడ్లు పూర్తి స్థాయిలో అయినవి అని, సీఎం రేవంత్ రెడ్డి గచ్చిబౌలి ప్రాంతంలో రూ. 1650 కోట్ల నిధులు మంజూరు చేసారని,.ఈ సందర్బంగా సీఎం రేవంత్ రెడ్డికి శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా ముంబాయి జాతీయ రహదారికి మరో వైపు గల రోడ్ల కు నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేసి ప్రజలకు అందుబాటులో కి తీసుకురావాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు. ఉషముళ్ళపూడి రోడ్డు విస్తరణ పనులు, జె ఎన్ టి యు నుండి ప్రగతి నగర్ వరకు రోడ్డు విస్తరణ, ఫ్లై ఓవర్ నిర్మాణం ,నిజపేట్ రోడ్డు, గంగారాం హనుమాన్ దేవాలయం నుండి అపర్ణ అపార్టుమెంట్ వరకు నిర్మిచే లింక్ రోడ్డు వంటి రోడ్ల అభివృద్ధి చేయాలని, చాలా కాలం నుండి పెండింగ్ లో ఉన్నాయి అని, అత్యధిక జనవాసం కలిగి అత్యధిక ట్రాఫిక్ కూడిన ప్రాంతాలు కావున ఈ పెండింగ్ రోడ్ల పైన సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక శ్రద్ధ తీసుకొని నిధులు మంజూరిచేసి ఈ ప్రాంత అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు.పరిసరాలను పరిశుభ్రంగా చేసే పారిశుధ్య కార్మికుల సంక్షేమం మరియు వారి సమస్యలను పరిష్కరించాలని, 30 – 40 సంవత్సరాలుగా పారిశుద్ధ్య కార్మికుల సమస్య తీవ్రంగా ఉంది అని ఒక సర్కిల్ లో 550 మంది కార్మికులు ఉంటే 200 నుండి 250 మాత్రమే పనిచేస్తున్నారు అని, అన్ని ప్రాంతాలు విస్తరించి ఉన్నాయి. శేరిలింగంపల్లి, చందానగర్, కూకట్పల్లి సర్కిల్ లలో ఎక్కడ 50 శాతం మించి పనిచేస్తాలేరు అని, గతంలో రిటైర్మెంట్ అయినవారు చనిపోయిన వారి కుటుంబాలలో ఒకరికి జోనల్ స్థాయిలో అపాయింట్మెంట్ ఇచ్చేవారు.కానీ ఆ పరిస్తితులు ఇప్పుడు లేవు అని 2-3 సంవత్సరాల నుండి ఆగిపోవడం జరిగినది. ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అపాయింట్మెంట్ చేసి వారి కుటుంబాలలో వెలుగులు నింపాలని, పరిశుభ్రత తో కూడిన మంచి ప్రాంతాలుగా తిర్చిదిద్దే కార్యక్రమంలో బాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే గాంధీ కోరారు.గత రెండు సంవత్సరాలు గా %ాజుణ% వ్యవస్థ ను మనం ప్రారంభించుకున్నాం అని బాగా పనిచేస్తుంది అని, కానీ రిపైర్ చేసే నాధుడే లేడు అని ,గతంలో సీఎం 20 కోట్ల రూపాయల నిధులు కేటాయించి కొత్త విధి దీపాలను ఏర్పాటు చేయడం జరిగినది అని దీని ద్వారా కొంత వ్యవస్థ మెరుగైనది అని , వేల కోట్ల రూపాయలతో ఎల్ ఈ డి వ్యవస్థను ఏర్పాటు చేస్తే విధి దీపాలు పాడావుతే బాగు చేసే విధానం లేకుండ పోయింది అని, బాగు చేసే వ్యవస్థను ఏర్పాటు చేసి విధి దీపాల వ్యవస్థను మెరుగుపర్చాలని, ఎలాక్ట్రిసిటీ బోర్డ్ నుండి జిహెచ్ఎంసి కి అధికారులు బదిలీ పై వస్తున్నారు.ఎస్ఈ డిఈ లెవల్ లో వస్తున్నారు. కానీ ఏఈ లెవల్ లో ఒక్క అధికారి లేకుండా పోయారు అని ఈ వ్యవస్థను పూర్తిగా మూసివేసే పరిస్థితి వచ్చింది అని , అన్ని ప్రాంతాలు చీకటి మయం అయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని వీధి దీపాల వ్యవస్థను మెరుగుపర్చాలని గాంధీ తెలియచేశారు.ఈ సందర్భంగా మంత్రి సీతక్క గారు మాట్లాడుతూ ఎమ్మెల్యే గాంధీ మాట్లాడిన వివిధ అంశాలను నోట్ చేసుకున్నామని మంత్రి సీతక్క తెలిపారు.



# చాంద్ పాషా ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు....పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

శేరిలింగంపల్లి ప్రతినిది, మార్చి 27 (ప్రజాగొంతుక):

పవిత్ర రంజాన్ మాసం పర్వదినం ను పురస్కరించుకుని కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ రామ్ నగర్ ఏ బ్లాక్ కాలనీ లో సీనియర్ నాయకులు చాంద్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన దవాత్- ఏ - ఇఫ్తార్ విందు కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసం చాలా పవిత్రమైనది అని, రంజాన్ మాసం సందర్భంగా నిష్ఠతో పాటించే ఉపవాస దీక్షలు, దెట్కవ ప్రార్ధనలతో సామరస్యం, శాంతి సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. రంజాన్ పర్వదినం ను పురస్కరించుకుని ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం చాలా అభినదించదగ్గ విషయం అని అదేవిధంగా తెలంగాణకు ప్రత్యేకమైన "గంగా జమునా తెహజీబ్" మరింతగా పరిఢవిల్లాలని, రంజాన్ పండుగ ప్రజా జీవితాల్లో సుఖ సంతోషాలను అందించాలని కోరారు.కుల మతం జాతి భేదం లేకుండా తెలంగాణ జాతి అంతా ఒకటే అని , ఆ దేవుడి కరుణకటాక్షాలు పొందేందుకు దేవుడి కృపకు దగ్గర కాగలమనేది ప్రతి ముస్లిం సోదరుల ప్రగాఢ విశ్వాసము అందుకే ఎంతో భక్తి శ్రద్ధలతో రంజాన్ నెల మాసాన్ని పురస్కరించుకుని నియమ నిబంధనలు పాటించి ఉపవాస కఠోర దీక్షతో ప్రార్ధనలు చేస్తారన్నారు.




# నేడే దొంతి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,మార్చ్ 27:

మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆవుల రాజి రెడ్డి జన్మదినం సందర్భంగా శివంపేట మండలం దొంతి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు భవన గారి శ్రీనివాస్ , మరియు లక్ష్మీకాంతం ఎంతో శ్రమించి రెడ్ క్రాస్ వారిని సంప్రదించి మన గ్రామంలో మన గ్రామ పాత హై స్కూల్ వద్ద ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది, సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్స్ కు సంబంధించిన అన్ని రకాల చికిత్సలు చేయడానికి అనుభవజ్ఞులైన వైద్యుల బృందం విచ్చేయుచున్నది, అన్ని రకాల జబ్బులకు చికిత్సలు జరిపి ఉచితంగా మందులు పంపిణీ చేయబడుతుంది అలాగే ఎవరికైనా ఏదైనా ఆపరేషన్ అవసరం ఉంటే హాస్పిటల్ తీసుకెళ్లి ఆపరేషన్ చేయించి మళ్లీ మన గ్రామంలో దింపుతారు. కావున ఇలాంటి చదవకాశాన్ని గ్రామ ప్రజలందరూ సద్వినియోగం చేసుకోగలరు.



# కొండగట్టు లో ఘాట్ రోడ్డు ప్రమాదం లో యువకుడు మృతి

ప్రజా గొంతుక /మల్యాల

మల్యాల మండలం కొండగట్టు ఘాట్ రోడ్డు లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం రామన్నపేట గ్రామానికి చెందిన వారు స్వామిని దర్శనం చేసుకొని తిరిగి కిందికి వస్తుండగా ప్రమాదవశాత్తు ఆటో పై నుండి కింద పడడంతో ఆటో పైనుంచి వెళ్లడంతో ఇద్దరు వ్యక్తులు కింద పడిపోయారు.ఈ ఘటనలో ఇద్దరికి తీవ్ర గాయాలు అయ్యాయి. అక్కడే ఉన్న స్థానికులు వెంటనే గాయాలైన ఇద్దరిని కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా శివరాత్రి సాయి కృష్ణ మృతి చెందాడు.

# మే 31 వరకు పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ దరఖాస్తు గడువు పొడిగింపు...

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి: ఇరుకుల్ల వీరేశం

2024-25 విద్యా సంవత్సరంలో పోస్ట్ మెట్రిక్ స్కాలర్షిప్ ల దరఖాస్తు గడువు మే 31 వరకు పొడిగించడం జరిగిందని జిల్లా ఇంచార్జి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలో చదువుతున్న అర్హులైన ఎస్సి, ఎస్టీ ,బీసీ, ఈబీసీ, మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులు, కళాశాలల ప్రిన్సిపాల్స్ తమ కళాశాలల్లోనీ విద్యార్థిని, విద్యార్థులు అందరూ వారి అర్హతలను బట్టి ఉపకార వేతనాలను %ష్ట్రిజూం:|/వశ్రీఖఅస్త్రుఖఝవజూఖం.ఎస్ర్తస్త్ర.స్త్రశీజ.అఅ% వెబ్ సైట్ లో మే 31 , 2025 లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.విద్యార్థులు దరఖాస్తు చేసుకునేలా ఆయా కళాశాల ప్రిన్సిపాల్ ప్రధానోపాధ్యాయులు బాధ్యత వహించాలని జిల్లా ఇంచార్జి షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి వినోద్ కుమార్ ఆ ప్రకటనలో కోరారు.

# మత సామరస్యానికి సోదరభవానికి ప్రతీక రంజాన్.పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్

సుల్తానాబాద్ పట్టణంలోని పద్మనాయక కళ్యాణ మంటపంలో పవిత్ర రంజాన్ పండుగను పురస్కరించుకుని గురువారం రోజున ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆధ్వర్యంలో అధికారికంగా ఇఫ్తార్ విందు నిర్వహించారు.తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా హైదరాబాద్ లో ఉన్నందున ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారు. ఈ సందర్భంగా ఆయన ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు .సోదర భావానికి ప్రతీక రంజాన్ అని ఎమ్మెల్యే కొనియాడారు..ముస్లిమ్ మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వంకట్టుబడి ఉంటుందని, మత సామరస్యానికి సుల్తానాబాద్ పట్టణంలో మొదటి నుండి అన్ని వర్గాల ప్రజలు సమైక్యత, సోదర భావంతో ఉంటూ ఎప్పుడు ఏ చిన్న విభేదాలు లేకుండా పండుగలను జరుపుకోవడం గొప్ప విషయమని అభినందించారు. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. సుల్తానాబాద్ పట్టణంలో మరియు మండలంలో మసీదుల అభివృద్ధికి తన వంతు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వేణు , గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు అంతటి అన్నయ్య గౌడ్, స్థానిక తహసీల్దార్ బి . రామచంద్ర రావు ,ఎంపీడీవో, మున్సిపల్ కమిషనర్, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, ముస్లిం మత పెద్దలు, మైనారిటీ సోదరులు, కాంగ్రెస్ నాయకులు , తదితరులు పాల్గొన్నారు.







# వైభవంగా పోచమ్మ బోనాలు

ప్రజా గొంతుక ప్రతినిధి ఎలిగేడు

ఎలిగేడు మండలం నర్సాపూర్ గ్రామంలోని ఎస్సీ కులస్తులు ముప్పిరి తోట గ్రామంలోని కుమ్మరి కులస్తులు గురువారం వైభవంగా పోచమ్మ బోనాలను నిర్వహించారు ప్రతి సంవత్సరం ఉగాది పండుగకు ముందు పోచమ్మ బోనాలు నిర్వహించడం ఆనవాయితీ మహిళలు బోనాలను నెత్తిమీద పెట్టుకుని డప్పు చప్పులతో శివసత్తుల పూనకాలతో పురవీధుల నుండి ఊరేగింపుగా పోచమ్మ దేవాలయానికి వెళ్లి పసుపు కుంకుమ లతో అభిషేకం చేసి నైవేద్యం సమర్పించి మా పిల్లాపాపలను పాడిపంటలను చల్లగా చూడాలి తల్లి అని మొక్కుల్ని చెల్లించుకున్నారు ఈ బోనాల కార్యక్రమంలో మహిళలు కులస్తులు పాల్గొన్నారు

# చౌడపూర్ తైబజార్ వేలం రూ.3.38 లక్షలు

ప్రజాగొంతుక,చౌడాపూర్:

వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ తైబజార్,వాటర్ ప్లాంట్ వేలాన్ని గురువారం రోజున పంచాయతీ కార్యాలయంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్,(తహసిల్దార్)ప్రబులు,ఎంపీడీఓ సోమలింగం ఆధ్వర్యంలో నిర్వహించారు.తై బజార్ వేళంలో గ్రామస్తులు పాల్గొనగా ఎరుకలి నరసింహులు రూ.3.38 లక్షలకు,అలాగే వాటర్ ప్లాంట్ వేలంలో ఆంజనేయులు రూ.38 వేల కు పాట పాడి కైవసం చేసుకున్నట్టు పంచాయతీ కార్యదర్శి రాజిరెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా వేలంపాటలో తైబజార్,వాటర్ ప్లాంట్ ను కైవసం చేసుకున్న వారికి శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

